# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 349, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 03 - మార్చి - 2025


## నా దారి రహదారి.. ఎక్కడా తగ్గేదేలే..!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడితో భేటీ అంటే హంగామా కాస్త ఎక్కువగానే ఉంటుంది. అగ్రదేశాధ్యక్షుడు ముందు మిగతా దేశాధ్యక్షులు చాలా నెమ్మదిగా వ్యవరిస్తారనే భావన మనలో చాలామందికే ఉంటుంది. . మరి అందరి దేశాధినేతలు వలే ఉంటే చెప్పుకోవడానికి ఏముంటుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడి జెలెన్స్కీ స్టైలే సెపరేటు. 'నలుగురు వెళ్లే దారిలో నేను వెళ్లను.. నా దారి రహదారి' అనే ముక్కుసూటితనం జెలెన్స్కీలో కనిపిస్తూ ఉంటుంది. రష్యాతో యుద్ధం మొదలుకొని,

## స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు



హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ

హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు

హైదరాబాద్, : దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## 'ఎస్ఎల్బీసీ దగ్గరకు వెళ్లేందుకు సీఎంకు టైం లేదు'


ఇక మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ కు పట్టులేదు

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అక్కడకు వెళ్లే టైం లేదన్న బీజేపీ ఎంపీ రఘునందన్ రావు



హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అక్కడకు వెళ్లే టైం లేదని విమర్శించారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన రఘునందన్ రావు..

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు



- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో చిక్కుకుపోయిన 8 మంది
- నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం!

హైదరాబాద్, : ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు

# ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు... ఇప్పటికీ తెలియరాని ఆచూకీ
- గత 9 రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఏదో ఒకటి చేయాలని మోదీ అనుకున్నా... కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు: రేవంత్ రెడ్డి
- వనపర్తిలో నేడు ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభ
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు



హైదరాబాద్, : నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద జరిగిన ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, నేటికి 9వ రోజు కూడా వారి ఆచూకీ తెలియరాలేదు.

## సారీ రాజన్న నా మీద కోపం.. నీ మీద తీసిండ్రూ : కేటీఆర్



సిరిసిల్ల రూరల్, : మీకే కాదు ఎవరికి అన్యాయం జరిగినా కాపాడుకుంటామని.. నామీద కోపంతో సిరిసిల్ల కలెక్టర్ నిన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపిండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రైతు రాజిరెడ్డితో అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో ఇటీవల అక్రమ కేసుతో జైలుకు వెళ్లి వచ్చిన రైతు రాజిరెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రైతు రాజిరెడ్డితో మాట్లాడారు. కేసీఆర్ కూడా కక్ష సాధింపు రాజకీయాలు చేయాలి అనుకుంటే వీళ్ళు ఎవరైనా మిగిలే వాళ్ళు కాదు కదా అన్నారు. బాధపడుకుర్రి.. భయపడకుర్రి.. ఎవ్వలకేమైనా ఇదే రకంగా కాపాడుకుంటా.. అండగా ఉండి ఆదుకుంటానని భరోసానిచ్చారు కేటీఆర్. గరీబోళ్లకు కులం మతం ఉండదు.. నీకు నిజంగా అసైన్డ్ భూమి ఉంటే ఉండనీ.. ఎందుకు ఉండొద్దు. అసైన్డ్ భూమి అనేదే పేదలకు ఇచ్చేది కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

## పోసాని కేసులో ముందస్తు బెయిలు కోసం హైకోర్టుకు సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డి



- వారిద్దరు ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే నడుచుకున్నానని పోసాని వాంగ్మూలం
- దీని ఆధారంగా సజ్జల, భార్గవరెడ్డిని అరెస్ట్ చేసే అవకాశం
- తాము అమాయకులమని, ముందస్తు బెయిలు ఇవ్వాలని కోర్టును ఆశ్రయించిన తండ్రీకొడుకులు

## ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్: మంత్రి నారా లోకేశ్

వివరాలు 2లో..



- లీప్ అమలుపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై రేపు శాసనసభ్యులతో వర్క్ షాపు

అమరావతి,: దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.

## మహిళలకు సీఎం చంద్రబాబు అదిరిపోయే శుభవార్త!

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయం
- ఈనెల 8వ తేదీ నుంచి మహిళలకు ఉపాధి కల్పించేలా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనుంది
- 1,02,832 మంది మహిళలకు కుట్టుమిషన్లను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం




అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెప్పే ప్రయత్నం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఈనెల 8వ తేదీ నుంచి మహిళలకు ఉపాధి కల్పించేలా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించనుంది.

టైలరింగ్ లో మహిళలకు శిక్షణ

టైలరింగ్ లో నిష్ణాతుల ఆధ్వర్యంలో 90 రోజులపాటు వారికి శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే ఏపీలో చంద్రబాబు సర్కార్ మహిళలకు

# బాబు దగ్గరకే దగ్గుబాటి...

## అందుకోసమేనా..

- రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది
- ఎన్టీఆర్ మరణం తరువాత ఆయన బీజేపీ కాంగ్రెస్ లలో చేరారు
- 2029 నాటికి టీడీపీ టికెట్ ని హితేష్ కి ఇస్తారా
- 2019లో ఆయన వైసీపీలో చేరి పర్చూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు

వివరాలు 2లో..



అమరావతి,: రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది. కానీ ఎవరు ఎలా ఎదగాలి అన్నది వారి రాజకీయ వ్యూహాలను బట్టే ఉంటుంది. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. రాజకీయాల్లో

## తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్... గమనించారా?



ఇకపై దర్శన టికెట్ ఉంటేనే వీఐపీలకు గదుల కేటాయింపు

దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేలా టీటీడీ నిర్ణయం

ఈ విధానం మెరుగైన ఫలితాలు ఇస్తోందన్న బోర్డు వర్గాలు

అమరావతి,: తిరుమల కొండపై వీఐపీలకు వసతి గదుల కేటాయింపు విధానంలో టీటీడీ కొత్త రూల్ తీసుకువచ్చింది.

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా



హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్

రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి

వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ

ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ

అమరావతి,: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు

# స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు: వెంకయ్యనాయుడు

హైదరాబాద్, : దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు. చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు. ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

# 'ఎస్ఎల్బీసీ దగ్గరకు వెళ్లేందుకు సీఎంకు టైం లేదు'

మొదటి పేజి తరువాయి

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన రఘునందన్ రావు.. గత ఎనిమిది రోజులుగా సీఎం రేవంత్.. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద స్థలిని సందర్శించే తీరిక లేదన్నారు. తెలంగాణలో పాలన పడకేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ లేకుండా రేవంత్ ఢిల్లీ వెళ్లి వచ్చారు.. రేవంత్ ఒకవేళ కలిస్తే ఒక్క ఫోటో కూడా ఎందుకు విడుదల చేయలేదు. పేరుకే పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారు. సీఎం పదవి బీసీలకు ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాయాలని పీసీసీ చీఫ్ గా ఉన్న మహేస్ కుమార్ గౌడ్ కు సూచిస్తున్నా. జీహెచ్ఎంసీలో ఒక అధికారికి ఐదేళ్లుగా డిప్యూటేషన్ మీద పని చేస్తున్నారు. ఇక మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ కు పట్టులేదు. మమునూరు ఎయిర్ పోర్ట్ గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. గద్వాల ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్ లో తన ఫోటో కాంగ్రెస్ ఫ్లెక్సీలో వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. కిషన్ రెడ్డి సౌమ్యుడు.. ఆయన గురించి మాట్లాడే హక్కు రేవంత్ కు లేదు. ఆరు మంత్రి పదవులు భర్తీ చేసుకోలేని పరిస్థితి రేవంత్‌ది 'త్రిభాషా సిద్ధాంతానికి పునాదులు వేసింది కాంగ్రెస్. కాంగ్రెస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా రేవంత్ మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఉర్దూ భాష ఎందుకు రాస్తున్నారు. 90 శాతం జనాలకు ఉర్దూ రాకపోయినా ఎందుకు బోర్డులపై రాస్తున్నారు. ఎవరికి భయపడి ఉర్దూ భాష రాస్తున్నారు. అసెంబ్లీలో అక్బరుద్దీన్ అనుమతి తీసుకొని రేవంత్ తెలుగులో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పార్లమెంట్ లో ఏ భాషలో మాట్లాడతారు. వ్యక్తిగత విమర్శలపై మేం మాట్లాడగలం . సిద్ధాంతం మీద, ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధం. వేదిక, సమయం చెప్పాలని సీఎం రేవంత్ కు సవాల్ విసురుతున్నా. కేటీఆర్ మీద ఏసీబీ కేసు పెట్టింది.. ఇక్కడ కేంద్రానికి ఏం సంబంధం.. రేవంత్ ను ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం మరిచిపోయినట్లున్నారు. కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి రేవంత్ భయపడుతున్నారు' అంటూ రఘునందన్ రావు మండిపడ్డారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

**హైదరాబాద్, :** ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయి. మృతదేహాల వెలికితీతకు సహాయక చర్యలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవాళ 9వ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ, ర్యాట్ హోల్ మైనర్స్, పోలీసులు, హైడ్రా టీమ్, సింగరేణి బృందం, పలు ప్రైవేటు కన్ స్ట్రక్షన్ కంపెనీల బృందాలు తవ్వకాలు ముమ్మరం చేశాయి. కాగా, ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిరంతరంగా నీటి ఊట వస్తుండడంతో తవ్వకాలకు అడ్డంకిగా మారుతోంది. పూడికను, కత్తిరించిన టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను బయటికి తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో సహాయక చర్యల్లో ఆశించిన వేగం కనిపించడంలేదు! కాగా, సహాయక బృందాలు షిఫ్టుకు 120 మంది చొప్పున 3 షిఫ్టుల్లో పనిచేస్తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. సహాయక చర్యల్లో మొత్తం 18 ఏజెన్సీలు, 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

# సారీ రాజన్న నా మీద కోపం.. నీ మీద తీసిండ్రూ : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. కేసీఆర్ మన ప్రభుత్వ పాలనలో.. మన పని మనం చేసుకుంటూ.. ప్రజలకు అండగా ఉండమన్నారు. కాంగ్రెసోళ్లు వచ్చినా, బీజేపోళ్లు వచ్చినా వాళ్లకు లాభం చేసినం కానీ నష్టం చేయలేదని కేటీఆర్ తెలిపారు. ఒక పేదోడు బతుకుదెరువు కోసం టీ స్టాల్ పెట్టుకుంటే దాన్ని కూడా తీసేసిన దరిద్ర ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని కేటీఆర్ మండిపడ్డారు. మళ్లా మంచి రోజులు వస్తాయనీ ఇప్పుడు, అప్పుడు మీకు అండగా నేనే ఉంటానని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం ఉన్న చెప్పండి.. అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతకుముందు రాజిరెడ్డి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు సైతం ధైర్యం చెప్పారు. కేటీఆర్ వెంట న్యాప్ క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జడ్పీటీసీ అంతయ్య, మాట్ల మధు, విజేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్ కోడూరి భాస్కర్ గౌడ్, పార్టీ నాయకులు ఉన్నారు.

# పోసాని కేసులో ముందస్తు బెయిలు కోసం హైకోర్టుకు సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డి



**అమరావతి,:** వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిలు కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిని అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో ముందస్తు బెయిలు కోసం వారు పిటిషన్ పెట్టుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్ట్ అయిన పోసాని.. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించారు. వైసీపీ నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ఆధారంగానే తాను ప్రెస్‌మీట్లలలో, సోషల్ మీడియాలో వారిని బూతులు తిట్టానని, విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడానంటూ వాంగ్మూలం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వారిద్దరినీ అరెస్ట్ చేసే అవకాశం ఉండటంతో ముందస్తు బెయిలు కోసం పిటిషన్ పెట్టుకున్నారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని, ముందస్తు బెయిలు ఇవ్వాలని సజ్జల, భార్గవరెడ్డి ఆ పిటిషన్‌లో కోరారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్ప ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని ఆ పిటిషన్‌లో వారు అభ్యర్థించారు.

# ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్: మంత్రి నారా లోకేశ్



**అమరావతి,:** దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో నిన్న ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీవో 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీన శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పీజీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# నా దారి రహదారి.. ఎక్కడా తగ్గేదేలే..!

మొదటి పేజి తరువాయి



'నలుగురు వెళ్లే దారిలో నేను వెళ్లను.. నా దారి రహదారి' అనే ముక్కుసూటితనం జెలెన్స్కీలో కనిపిస్తూ ఉంటుంది. రష్యాతో యుద్ధం మొదలుకొని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో నిన్నటి చర్చల వరకూ జెలెన్స్కీ ప్రత్యేక పంథాలోనే వెళుతున్నారు. ఎక్కడా తగ్గేదే లే.. నా రూటే సెపరేట్ అన్న శైలి ఆయనలో కనిపిస్తోంది. ట్రంప్ తో భేటీ అయ్యే క్రమంలో కూడా జెలెన్స్కీ సాధారణంగానే వచ్చారు. ఎక్కడ హంగు, ఆర్భాటం లేకుండా వైట్ వైస్ లో దర్శనమిచ్చారు. అయితే జెలెన్స్కీ కనీసం సూట్ కూడా ధరించకుండా ట్రంప్ తో భేటీ కావడంపై అక్కడ ఉన్న ఒక రిపోర్టర్ లో ఆసక్తిని పెంచింది. ఉండబట్టలేక అడిగేశాడు.

సూట్ ధరించకపోతే నీకేమైనా నష్టమా?

అయితే దీనికి కూడా జెలెన్స్కీ తనదైన స్టైల్ లోనే సమాధానమిచ్చారు. 'సూట్ ధరించకపోతే నీకేమైనా సమస్యా.. లేక ఏమైనా నష్టమా? అంటూ జెలెన్స్కీ అనడంతో సదరు రిపోర్టర్ కాస్త కంగుతిన్నాడు. దాన్ని సరిచేసుకునే క్రమంలోనే ఆ రిపోర్టర్.. కాదు కాదు.. చాలా మంది అమెరికన్లలో ఒక భావన ఉంది. వైట్ హౌస్ ఆఫీస్ కి హాజరయ్యే క్రమంలో డ్రెస్ కోడ్ కు విలువ ఇవ్వరనే అమెరికన్లు అనుకుంటూ ఉంటారు అంటూ సర్దుకునే యత్నం చేశాడు రిపోర్టర్.. ఆ రోజు వచ్చినప్పుడే సూట్ ధరిస్తా..

దీనికి ప్రతిగా జెలెన్స్కీ స్పందిస్తూ.. ' నేను కచ్చితంగా సూట్ ధరిస్తా, రష్యా? ఉక్రెయిన్ యుద్ధం ముగిసిన క్షణమే నేను సూట్ ధరిస్తా. ఆ రోజు వచ్చినప్పుడు నేను సూట్ ను కచ్చితంగా వేసుకుంటాను. డ్రెస్ కోడ్ ను బట్టి వ్యక్తిత్వాన్ని డిసైడ్ చేయొద్దు.. మీలాగ. థాంక్యూ' అంటూ సమాధానమిచ్చారు.

జెలెన్స్కీ మద్దతుగా నెటిజన్లు..

జెలెన్స్కీ ఇచ్చిన సమాధానానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. అసలు డ్రెస్ కోడ్ ను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం ఏంటని అంటున్నారు. అలా అయితే ట్రంప్ తొలి క్యాబినెట్ సమావేశానికి ఎలన్ మస్క్ సూట్ తో ఎందుకు రాలేదు.. కేవలం టీ షర్ట్ మాత్రమే ఎందుక ధరించారు అని ఒక నెటిజన్ ప్రశ్నించగా, అసలు మిమ్మల్ని ఆ క్వశ్చన్ అడిగిన రిపోర్టర్ సూట్ ఎందుకు ధరించలేదో అడగండి' అంటూ మరొకరు నిలదీశారు. ఇలా జెలెన్స్కీపై ఏ రకంగా చూసినా ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది. అమెరికాతో పెట్టుకున్నప్పుడు భవిష్యత్ లో పరిస్థితులు ఎలా ఉంటాయో అని కొందరు ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రస్తుతానికి జెలెన్స్కీకి మద్దతు మాత్రం పెద్ద ఎత్తులోనే లభిస్తూ ఉండటం విశేషం.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, :** నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద జరిగిన ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, నేటికి 9వ రోజు కూడా వారి ఆచూకీ తెలియరాలేదు. సీఎం రేవంత్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం టన్నెల్ వద్ద అధికారులతో సమావేశం అయ్యారు. సహాయక చర్యలపై సమీక్ష చేపట్టారు. గత 9 రోజులుగా సహాయక చర్యలు జరుగుతున్న తీరును అధికారులు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మృతదేహాలు బయటికి తీసుకువచ్చే వరకు పనులు ఆపొద్దని సూచించారు. రెస్క్యూ టీమ్ లకు అధికారులు అన్ని విధాలుగా సహకరించాలని నిర్దేశించారు. కాగా, ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ అధికారులు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఏదో ఒకటి చేయాలని మోదీ అనుకున్నా... కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు: రేవంత్ రెడ్డి

వనపర్తిలో నేడు ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏదో ఒకటి చేయాలని కోరుకుంటున్నా, కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో అధికార పీఠం నుంచి తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్ రెడ్డి బాధపడుతున్నారని విమర్శించారు. వరంగల్ ఎయిర్ పోర్టు ఇచ్చింది ప్రధాని మోదీ... కానీ ఎయిర్ పోర్టును తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నాడని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "మరి మెట్రో రాలేదు, మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు... వీటిని ఆపింది ఎవరు? ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం తన వల్లే మంజూరు అయిందని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నారు... మరి దక్షిణభాగం ఎవరి వల్ల ఆగిపోయింది? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా... పదేళ్ల నుంచి పెండింగ్ లో ఉంది... దీన్ని ఆపింది ఎవరు? ఏదైనా ప్రాజెక్టు వస్తేనేమో తన ఖాతాలో వేసుకుంటారు... రాకపోతే రేవంత్ రెడ్డి వైఫల్యం అంటారు. తన కంటే చిన్నోడు సీఎం అయ్యాడని కిషన్ రెడ్డికి కడుపుమంట" అంటూ రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.

# మహిళలకు సీఎం చంద్రబాబు అదిరిపోయే శుభవార్త!

మొదటి పేజి తరువాయి




టైలరింగ్ లో నిష్ణాతుల ఆధ్వర్యంలో 90 రోజులపాటు వారికి శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే ఏపీలో చంద్రబాబు సర్కార్ మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ఇస్తున్న విషయం తెలిసిందే. ఇక తాజాగా టైలరింగ్ లో కూడా శిక్షణ అందజేసి ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చి మహిళల జీవనోపాధికి దోహదం చేయనుంది. సమాజాభివృద్ధిలో మహిళలకు కీలకమైన స్థానం ఉందని గుర్తించిన క్రమంలోనే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెబుతున్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గానికి చెందిన 1,02,832 మంది మహిళలకు కుట్టుమిషన్లను అందజేయాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం 255 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయబోతోంది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 11,016 మందికి కుట్టు మిషన్లను ఇవ్వనుంది.

చివరిదశకు లబ్ధిదారుల ఎంపిక

ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కూడా చివరి దశకు చేరుకుంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేవలం టైలరింగ్ శిక్షణ మాత్రమే కాకుండా ఈవెంట్ మేనేజ్మెంట్ నిర్వహణ యూనిట్ల ఏర్పాటులోనూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం డెయిరీ, గొర్రెల యూనిట్లను ఏర్పాటు చేయడంలోనూ మహిళా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకం: మంత్రి సవిత

ఇక ఇదే విషయాన్ని ఏపీ మహిళా మంత్రి సవిత పేర్కొన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అని ఆమె అభిప్రాయ పడ్డారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత కోరారు.


# బాబు దగ్గరకే దగ్గుబాటి...

మొదటి పేజి తరువాయి



తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది. కానీ ఎవరు ఎలా ఎదగాలి అన్నది వారి రాజకీయ వ్యూహాలను బట్టే ఉంటుంది. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. పార్టీ ఊహల్లో నుంచి ఉన్న నాయకుడు ఆయన. మామ గారికి చేదోడు వాదోడుగా ఉంటూ టీడీపీ 1983లో అధికారంలోకి రావడానికి తన వంతు చేయూతను ఇచ్చిన వారుగా దగ్గుబాటిని చెప్పుకోవాలి. ఆ సమయంలో చంద్రబాబు ఎక్కడ ఉన్నారు అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా. ఆయన రాజకీయంగా అప్పటికి చాలా అవగాహన ఉన్న వారుగా కనిపిస్తారు. అయితే సొంత మామ పార్టీ పెట్టినపుడు మాత్రం కాంగ్రెస్ ని వీడి రాలేదు. పైగా 1983లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తు మీద పోటీ చేసి టీడీపీ అభ్యర్థి చేతిలో చంద్రగిరిలో ఓటమి పాలు అయ్యారు. కట్ చేస్తే ఓటమి తరువాత బాబు టీడీపీలోకి వచ్చారు. అలా మామ దగ్గర మంచి ప్రాపకమే సంపాదించారు. టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ సీఎం గా 1983 నుంచి 1989 దాకా పనిచేసిన కాలంలో పార్టీలో దగ్గుబాటి చంద్రబాబు అని రెండు వర్గాలుగా ఉండేవి. అలా బాబుతో సరిసమానంగా దగ్గుబాటి రాజకీయ హవా చలాయించారు. ఇద్దరు మధ్య గ్యాప్ కూడా చాలా ఉండేదని ప్రచారం సాగింది. అయితే 1995 ఎపిసోడ్ లో మాత్రం ఇద్దరు కలసిపోయారు. ఎన్టీఆర్ ని గద్దె దించే సమయంలో బాబు వైపు వచ్చిన దగ్గుబాటి ఉప ముఖ్యమంత్రిని ఆశించారు. కానీ అది జరగలేదు దాంతో చాలా కొద్ది సమయంలోనే తిరిగి ఎన్టీఆర్ వైపు దగ్గుబాటి వచ్చారు. ఎన్టీఆర్ మరణం తరువాత ఆయన బీజేపీ కాంగ్రెస్ లలో చేరారు. ఇక 2019లో ఆయన వైసీపీలో చేరి పర్చూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఆ మీదట రాజకీయాలను వదిలేశారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో చంద్రబాబు టీడీపీకి ముప్పయ్యేళ్ళ అధ్యక్షుడిగా కొనసాగడమే కాకుండా నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు అలా బాబు తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకు సాగితే దగ్గుబాటి మాత్రం రాజకీయంగా ఇబ్బంది పడి చివరికి రాజకీయాలే వద్దు అనుకున్నారు. ఇవన్నీ పక్కన పెడితే చంద్రబాబుతో దగ్గుబాటి పాత వైరాలను మరచి చెలిమి చేయడం ప్రారంభించారు. ముందుగా కుటుంబ కార్యక్రమాలలో కలుసుకుని మనసు విప్పి మాట్లాడుకున్న ఈ ఇద్దరూ ఇపుడు మరింత సన్నిహితం అయ్యారు. దగ్గుబాటి బాబు ఇద్దరూ ఇలా కలవడానికి కారణం ఏంటి అంటే దగ్గుబాటి కుమారుడు హితైష్ రాజకీయం కోసమే అని అంటున్నారు. దగ్గుబాటి కుటుంబంలో వారసుడిగా ఆయనను చూడాలని అనుకుంటున్నారు. పురంధేశ్వరి బీజేపీలో ఉన్నారు. కానీ ఆమె ఈ టెర్మ్ తరువాత రాజకీయాల నుంచి తప్పుకుంటారు అన్న చర్చ సాగుతోంది. దాంతో కుమారుడి ఉజ్వల రాజకీయ భవిష్యత్తు కోసం వాళ్ళ తాత పెట్టిన పార్టీలో చేర్పించి ఆయనను కూడా ఎమ్మెల్యేగా మంత్రిగా చూడాలని ఉందని అంటున్నారు. దాంతోనే దగ్గుబాటి బాబుకు దగ్గర అయ్యారని అంటున్నారు. తెలుగుదేశంలో ఇపుడు యువతరం ప్రతినిధిగా నారా లోకేష్ ఉన్నారు. ఆయనతో పాటుగా హితైష్ కి కూడా చోటిస్తే ఏపీలో టీడీపీకి మరింత పట్టు దక్కుతుందని అంటున్నారు. చంద్రబాబు కూడా దగ్గుబాటి మీద సదభిప్రాయంతోనే ఉన్నారు. దాంతో 2029 నాటికి టీడీపీ టికెట్ ని హితైష్ కి ఇస్తారా ఆయన పోటీ చేస్తారా అన్నదే చర్చగా ఉంది. మొత్తానికి నారా నందమూరి కుటుంబాలతో పాటు దగ్గుబాటి కుటుంబం కూడా కలిసికట్టుగా ముందుకు సాగితే ఆ రాజకీయాలే వేరు అని అంటున్నారు.

# తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్... గమనించారా?



**అమరావతి,:** తిరుమల కొండపై వీఐపీలకు వసతి గదుల కేటాయింపు విధానంలో టీటీడీ కొత్త రూల్ తీసుకువచ్చింది. ఇకపై వీఐపీలు దర్శన టికెట్ తీసుకుని వస్తేనే వారికి తిరుమలలో వసతి గదులు కేటాయించనున్నారు. టీటీడీ ఈ నిర్ణయం తీసుకోవడానికి గట్టి కారణమే ఉంది. తిరుమల కొండపైకి వచ్చే యాత్రికులకు వసతి కల్పించేందుకు టీటీడీ 7,500 గదులను అందుబాటులో ఉంచింది. వీటిలో 3,500 గదులను సామాన్య భక్తులకు కేటాయిస్తారు. అడ్వాన్స్ బుకింగ్ కింద 1,580 గదులు, టీటీడీకి విరాళాలు ఇచ్చే భక్తులకోసం 400 గదులు, ఆన్ అరైవల్ కింద మరో 450 గదులు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులను కరెంట్ బుకింగ్ విధానంలో వీఐపీల కోసం కేటాయిస్తున్నారు. అయితే, వీఐపీలకు కేటాయించే ఈ గదులను దళారీలు ఆధార్ కార్డుల ద్వారా పొంది, వారి అధీనంలో ఉంచుకునేవారు. ఈ గదులను రెండ్రోజుల పాటు ఉపయోగించుకునే వీలుండడంతో... రోజుకు ఒక భక్తుడికి చొప్పున, లేకపోతే ఇద్దరు ముగ్గురు భక్తులకు కలిపి ఈ గదులను అద్దెకు ఇస్తూ దళారీలు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారు. దాంతో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేందుకు టీటీడీ తాజా నిబంధన తీసుకువచ్చింది. ఇకపై దర్శన టికెట్ ఉన్న వీఐపీ వస్తేనే ఈ గదులు కేటాయిస్తారు. పద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ, టీబీ కౌంటర్లలో ఆధార్ కార్డు, దర్శన టికెట్ ను చూపించి వీఐపీలు ఈ గదులు పొందాల్సి ఉంటుంది. ఈ విధానం ఎంతో మెరుగైన ఫలితాలు ఇస్తోందని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి.

# నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా


**అమరావతి,:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన రంగం అభివృద్ధి కోసం కూడా అంతే పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు. కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, ఇవాళ వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు క్లియరెన్స్ శుభవార్తను మీతో పంచుకోవడం సంతోషదాయకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో ఎయిర్ పోర్టు విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు.

## దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణి ఆమె!



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణి ఆమె!హర్యానాలోని మహేంద్రగఢ్ జిల్లాకు చెందిన దివ్య తన్వర్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. డిగ్రీ పూర్తి చేసిన వెంటనే యూపీఎస్సీ సివిల్స్‌పై దృష్టి పెట్టింది. గురువుల ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకుంది. 21 ఏళ్ళకి తన తొలి ప్రయత్నంలో 438వ ర్యాంకు సాధించి %ఖూా% అయ్యింది. 22 ఏళ్లకి రెండోసారి ఆల్ ఇండియా 105వ ర్యాంకు కొట్టి ఐఏఎస్ అధికారిణి అయ్యింది. దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణిగా అందరి దృష్టిని ఆకర్షించింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.... పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు దాసోజు రామకృష్ణ



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లా బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, పరకాల మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి మేనకోడలు తేజస్విని రెడ్డి-రాజ విక్రమ్ రెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగం బాధ్యతాయుతమైన హెూదా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి (శుభోదయం న్యూస్) : బైరెడ్డి సందీప్ రెడ్డి : టీచర్ ఉద్యోగం భావోద్వేగం తో కూడిన బాధ్యతా యుతమైన హెూదా అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పీర్జాదిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యస్.జీ.టీ శేషం రమాదేవి గారి ఉద్యోగ విరమణ అభినందన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ, పర్యటక యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి, తన సర్వీస్ లో ఎందరో పేదింటి విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు శేషం రమాదేవి గారి సేవలు ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, మేడిపల్లి, ఘట్కేసర్ మండల పరిధిలోని ఉపాధ్యాయులు, మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు లేకుంటే పార్టీ లేదు : మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదేల రామారావు (శుభోదయం న్యూస్) : కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలిపదవులు పొందినవారు ప్రజల కోసం పనిచేయాలిఫ్లెక్సీలు, ఫొటోలు పెడితే ఎన్నికల్లో గెలవరు..నాయకులు ప్రజల్లో ఉంటేనే గెలుస్తారు-మీనాక్షినటరాజన్కార్యకర్తలు ఫోన్ చేసినా మాట్లాడతా-మీనాక్షి నటరాజన్నా కోసం రైల్వేస్టేషన్లకు నేతలు రావొద్దు..నా బ్యాగ్‌లు ఎవరూ మోయద్దుబలం లేకపోతే నేనే సహాయం అడుగుతాఆత్మగౌరవాన్ని తక్కువ చేసుకోవద్దు-మీనాక్షి నటరాజన్.

## మాముసూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపిన.....

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్) : వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన, ప్రజా ప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్యా, శ్రీ చామల కిరణ్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు శ్రీ కడియం శ్రీహరి,శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి,శ్రీ కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఉన్నారు.

## అకినేపల్లి మల్లారం గ్రామ కమిటీ అధ్యక్షున్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు..



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): ఈరోజు అక్కినేపల్లి మల్లారం గ్రామ కమిటీ అధ్యక్షులు రూప భద్రయ్య ఇటీవల కంటి ఆపరేషన్ జరగగా ఈరోజు అకినేపల్లి మల్లారం గ్రామంలో వారిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ నిమ్మగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు కొమరం పుల్లారావు బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పంద శీను మల్లారు మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుదురుపాక చిట్టిబాబు తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియాఇంచార్జ్ పూజారి సతీష్ పరామర్శించి వారి కన్ను మరియు ఆరోగ్య పరిస్థితిపై తెలుసుకోవడం జరిగింది.

## మేడారం సమ్మక్క సారక్క దేవత లను దర్శించుకున్న బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):ములుగు జిల్లా:ములుగు నియోజకవర్గం తాడ్వాయి మండలం మేడారం గ్రామం లో సమ్మక్క సారక్క తల్లిలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .నిర్వహకులుదేవాలయం కు విచ్చేసిన బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు మండల నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు ఘనంగా 88వ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం పట్టణంలోని తబిత అనాధాశ్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అప్పాసి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆశ్రమంలోని పిల్లలకు మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను




స్మరించుకుంటూ ఆయన కాంగ్రెస్ పార్టీకి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా మంథని లాంటి మారుమూల ప్రాంతాలకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ మారుమూల గ్రామం ధనువాడ నుండి సర్పంచ్ గా ఎన్నికై తరువాత ఎస్ఎల్బీ బ్యాంకు చైర్మన్ గా సమితి అధ్యక్షులు గా 1983 నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఆయన ఎదిగిన తీరు సామాన్య కార్యకర్తలకు ఆదర్శం నిజాయితీ నిబద్ధత గల ప్రజా నాయకుడు శ్రీపాద రావు అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఇంకా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్, వివిధ డివిజన్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు రఘు మృతి బాధాకరం

### జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ...



కోదాడ, మార్చి .22. శుభోదయం న్యూస్: ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్ధంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కెసిఆర్ పట్టించుకోకున్నా గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



వర్గల్, మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : కాంగ్రెస్ పార్టీకి కష్ట కాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని, అలాగే రిజర్వేషన్ ప్రాతిపదికన నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గౌరారం హరిజనవాడలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే అక్కడే ఉన్న పేద ఎస్సి మహిళ ఇల్లు మంజూరీకి ప్రతిపాదించనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కెసిఆర్ ఇక్కడి సమస్యలను పట్టించుకోకపోతుండడం దురదృష్టకరమని నిలదీశారు. అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింప చేస్తామని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పార్టీకి విధేయులై పనిచేయాలని, అయితే క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఆధారాలతో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగమవుతుండగా, తాను నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు అన్నారు. అయితే కార్యకర్తలకు, ప్రజలకు ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తేవచ్చని, రాష్ట్రంలోనే ప్రాధాన్యత కలిగిన గజ్వేల్ నియోజకవర్గ%శీ%పై అధిష్టానం ప్రత్యేక దృష్టి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, నాయకులు గుండు నర్సింలు గౌడ్, భాను ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బోర్క నర్సింలు, పాశం వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు ఘనంగా జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) స్వర్గీయ శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకొని స్థానిక పోచమ్మ మైదానంలో లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు నిరుపేదలకు దాదాపుగా 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ కార్యదర్శి కాల్వ లింగస్వామి, మునిసిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్,




మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. శ్రీపాద రావు సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా, స్పీకర గా ఎదిగి తెలుగుదేశం హావలో 1994లో ఎమ్మెల్యే గా అయన సత్తా చాటారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించిన గొప్ప వ్యక్తి అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని ఓదెలు యాదవ్, దాసరి విజయ్, చుక్కల శ్రీనివాస్,సా సంబమూర్తి,రాచకొండ వెంకటేశ్వర్లు, గుమ్మడి రవి, అల్లి శంకర్,ఉమాదేవి చొప్పరి శ్రీనివాస్,దొంతుల కిరణ్, విజయ్, లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ముస్కె రవి కుమార్, ధౌతం సతీష్, జవ్వాజి శ్రీనివాస్, తాజ్ బాబా, పాండురంగరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## జిన్నారం గ్రామంలో శ్రీ శ్రీ పోచ్చమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



జిన్నారం : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ నిర్మాణం చేసిన దేవాలయం 03-03-25 రోజున శ్రీ శ్రీ పోచ్చమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమనికి గ్రామ ప్రజలు మరియు నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలు పొందాలని జిన్నారం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా గాలి పోచమ్మ తల్లి జాతర హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి



జిన్నారం : (శుభోదయం న్యూస్)గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కిష్టయ్య పల్లి లో గాలి పోచమ్మ తల్లి జాతరను ఆలయ నిర్వాహకులు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం వారిని మాజీ సర్పంచ్ పులిగిల్ల



ప్రకాచారి, ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బాసెట్టి గారి రాజు, ఆకుల భార్గవ్, ప్రభాకర్ రెడ్డి, నాయకులు గణేష్,అమ్మగారి సదానంద రెడ్డి, మొగులయ్య, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్, నల్తూరి యాదగిరి, వెంకటేష్ యాదవ్,ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో న్యాయ సేవలు: ...ఆర్కే గణపురం న్యాయవాది...



హనుమకొండ: (శుభోదయం న్యూస్) : పేద, మధ్యతరగతి కుటుంబాలకు న్యాయ సేవలు అందుబాటులో ఉండేలా ఆర్కే లీగల్ సర్వీసెస్ కొత్త కార్యాలయాన్ని ఆదివారం మండల కేంద్రంలో ప్రారంభించారు. మానవ హక్కుల పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలతో 'రిపబ్లిక్ ఫోరం' సంస్థను ఇదే కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు అడ్వకేట్ ఆర్కే గణపురం తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు నాగరాజు, అశోక్, ప్రవీణ్, రిపబ్లికన్ ఫోరం మెంబర్ రఘువీర్, రామస్వామి, సింగారపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ (డి)పార్టీ యూత్ స్టేట్ సెక్రటరీ జనరల్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థి విభాగం ఇన్చార్జిగా ఈదునూరి నర్సింగ్ నియామకం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) ఇటీవలె భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసిన ఆపార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింగ్. టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ లో జరిగిన పార్టీ సమావేశంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈదునూరి నర్సింగ్ గారికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి గత 24 సంవత్సరాలుగా ఆపార్టీ కోసం పని చేసి రాజీనామా చేసి మా పార్టీలోకి ఈదునూరి నర్సింగ్ రావడం సంతోషకరమని, ఉద్యమ కారులకు, నాయకులకు టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.టీ ఆర్ఎస్ పార్టీ బలో పేతం కొసం ఈదునూరి నర్సింగ్ ను టిఆర్ఎస్ పార్టీ యూత్ స్టేట్ సెక్రటరీ జనరల్ గా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థి విభాగం కు ఇన్చార్జి గా నియమిస్తున్నాను. పార్టీ బలోపేతం కోసం ముందుండి పాటుపడాలని ఆకాంక్షిస్తున్నాను ఈ కార్యక్రమంలో ఈదునూరి నర్సింగ్ తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ ఎస్ఎస్ఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ మామిడిపల్లి శ్రీనివాస్, శివ సంతోష్, తాటికొండ రమేష్ అశోక్ మహారాజ్ , సురేష్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ - ఎం.ఎస్.పి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కన్నూరి ధర్మేందర్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్) మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ ఆదివారం రోజున గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో మాదిగ మరియు మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నూరి ధర్మేందర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ యొక్క వర్గీకరణ అని వర్గీకరణకు మద్దతునిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్యాగమూర్తుల సాక్షిగా ఈ సందర్భంగా యావత్ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఈ యొక్క వర్గీకరణ ఇదే సమయంలో మాదిగ జాతి స్వాగతించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా యొక్క జనాభా నిష్పత్తి ప్రకారం మా వాటా 11%, కానీ ప్రభుత్వం మాకు ఇచ్చింది తొమ్మిది శాతం మాత్రమే పూర్తి 11% వర్గీకరణ అయినప్పుడే మాదిగ అమరవీరుల త్యాగాలకు అర్థం ఉంటుందని వారు అన్నారు. మరియు వర్గీకరణలో నాలుగు గ్రూపులు ఏబీసీడీ లుగా విభజించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వీలైనంత త్వరగా మాకు రావలసిన 11% ఈ వేసవికాల సమావేశాలలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఘనంగా నివాళులు అర్పించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రామగుండం కార్పొరేషన్ కన్వీనర్ ఇరుగురాళ్ల శివకుమార్, జిల్లా నాయకులు పల్లె బాపు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, కొండల రాజేందర్ మాదిగ, ఈదునూరి కొమురయ్య మాదిగ, ఏలూరి రాంబాబు మాదిగ, కుడిదెల వెంకట్ మాదిగ, ఇంకా ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సంఘ నాయకులు, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ల శ్రీపారావు గారి 88వ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ గారి ఆధ్యర్యంలో స్థానిక్ బస్టాండు వద్ద గల శ్రీపాదరావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి హజరై శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు నిరుపేద కుటుంబంలో పుట్టి ఆ రోజుల్లో రాజకీయ ఆరంగేట్రం చేసి సర్పంచ్‌గా ఎన్నికై అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్ర సభాదిపతిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రానికి మరియు మంథని నియోజక వర్గానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా చరిత్ర పుటలలో నిలిచారు. ఆయన చివరి రక్తపు బొట్టు వరకు కాంగ్రెస్ పార్టీ మరియు బడుగు బలహీన వర్గాల కోసం అను నిత్యం తాపత్రయ పడుతూ అజాత శత్రువుగా పేద ప్రజల గుండెల్లో నిలిచారు. వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొన్న వారి తనయుడు శ్రీధర్‌బాబు గారు వారి ఆశాయలను కొనసాగిస్తూ రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కష్టపడే వ్యక్తిగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీయువకుల కోసం అనేక పెట్టుబడులు తీసుకొస్తు వారి



జీవితాల్లో వెలుగు కోసం నింపిన వ్యక్తిగా నిలిచారు. అంతే కాకుండా శ్రీపాద ట్రస్ట్ ద్వార పేద ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు చేస్తు వారి తండ్రిగారైన శ్రీపాదరావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకుకెళుతున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొలిపాక సుజాత మల్లయ్య, ఎండీ ముస్తాఫా, నాయిని ఓదెలుయాదవ్, కొప్పుల శంకర్, గడ్డం శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, దాసరి ఉమ, సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, దాసరి విజయ్, అల్లి శంకర్, బోయినిమల్లేష్‌యాదవ్, కౌటం సతీష్, గుమ్మడి రవిపాల్, అశోక్, చొప్పరి శ్రీనివాస్, దొంతుల కిరణ్, లక్ష్మయ్య, నంది వెంకటేష్, పత్తెం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు.. సామాన్యుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం..నీలం మధు ముదిరాజ్..

### డాక్టర్లను,నిర్వాహకులను సన్మానించిన నీలం మధు



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో బిగ్ టీవీ - మెడీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.



ప్రస్తుతం కాలుష్యం, రసాయనాలతో పంటల్ని పండించడం, కలుషిత ఆహారం తీసుకోవడం, శరీరానికి తగిన వ్యాయామం లేకపోవడం వలన అనేక వ్యాధుల బెడద పెరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని, దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు. అయితే ప్రజలలో వ్యాధుల పట్ల అవగాహన లోపం తో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. దీంతో వ్యాధులు ముదరడంతో తీవ్ర అనారోగ్యనికి గురయ్యే అవకాశం ఉందని, కొన్ని సందర్భాలలో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు తప్పనిసరిన్నారు. వైద్య శిబిరాల్లో ఏర్పాటు చేసే రోగ నిర్ధారణ పరీక్షలతో వ్యాధిని తెలుకుని అందుకు తగిన చికిత్స చేస్తారని స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనర్తం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన బిగ్ టీవీ - మెడిస్టార్ హాస్పిటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కిరణ్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లత,డాక్టర్లు రాష్మిక, శివ మోహన్ రెడ్డి,సంతోష్, ప్రకాశ్,కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్ , వల్లేపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను,మెడికల్ క్యాంపు నిర్వాహకులు, డాక్టర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీ పరామర్శించిన గదేపురం గంగన్న




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): ఈరోజు అనగా తేది 02-03-25 ఆదివారం రోజున మన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బందెల రాజశేఖర్ గారికి రోడ్డు ప్రమాదం జరిగి, ఒక కాలును కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే. వారిని మాజీ ప్రధానకార్యదర్శి అరెల్లి మల్లేష్ గారితో కలిసి పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న. ఈ సందర్భంగా ఆరోగ్యం విషయమై పలు సూచనలు, సలహాలను అందించడం జరిగింది.

## ఘనంగా జేపీసీ చైర్మన్ కళ్లెం లక్ష్మారెడ్డి 78 వ జన్మదిన వేడుకలు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తొలి మలి దశ ఉద్యమ జెఎసి కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి గ్రామం మండల పరిధిలోని కేర్చిపల్లి,డిగ్రీ చదివే రోజులలో తెలంగాణ తొలి దశ ఉద్యమం సాగింది. అందులో మొదటి నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని, చదువు ఒక సంవత్సరం నిలిచిపోయినా అదరక బెదరక నిలబడి పోరాడినారు. నాడు ఉద్యమానికి వలిగొండ జేఏసీకి చైర్మన్ గా ఉన్నారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఉపాధ్యాయ వృత్తి కొనసాగిస్తూనే తెలంగాణ రాష్ట్ర సాధన అవసరమని నిరంతరం చైతన్య స్ఫూర్తిని అందిస్తూ కొనసాగించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ వలిగొండలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యక్తులు అందరిని కలిపి ఉద్యమం సాగించే క్రమంలో మండలంలో ఉద్యమ జేఏసీ కి కూడా కన్వీనర్ గా పనిచేశారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన తెలంగాణ ఉద్యమంలో పనిచేసి అవస్థలు పడుతున్న ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఉద్యమంలో కూడా లక్ష్మారెడ్డి ముందు నిలిచినారు.2024 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లాగౌరవాధ్యక్షులుగా నియమితులై ఉద్యమకారుల సభలు సమావేశాలకు హాజరై తమ విలువైన అనుభవాలను పంచుతూ ఉద్యమకారులను హక్కుల సాధన కోసం ముందుకు నడిపిస్తున్నారు.ఆదివారంవలిగొండ పట్టణ పోస్ట్ ఆఫీస్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో 77 సంవత్సరాలు నిండి 78వ సంవత్సరంలో అడుగెడుతున్న వలిగొండ తెలంగాణ ఉద్యమ కేతనం కళ్లెం లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాల వేసి శాలువాతో వారి జన్మదినం, వారు వారిస్తున్నా ఘనంగా నిర్వహించడం జరిగింది.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో శీలం స్వామి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం, అన్మారగోని శ్రీనివాసగౌడ్ ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, భాస్కర్, నాగిళ్ల రాములు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మిలియన్ మార్చ్ యాదిలో కరపత్రం ఆవిష్కరణ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)సీమాంధ్ర దోపిడి పాలనపై తిరుగుబాటు జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోలీసుల బూట్ల చప్పులతో తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించి రాష్ట్రాన్ని సాధించిన మిలియన్ మార్చ్ 10 న యాది రోజును గుర్తు చేస్తూ టి యు జెఎసి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 10 న ట్యాంక్ బండ్ పై నుండి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ జయప్రదం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ వలిగొండ మండల కమిటీ అధ్యక్షులు గాజుల యాదగిరి అధ్యక్షతన మండల కేంద్రంలో టి యు జేఏసీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల టి యు జెఎసి గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ జాయింట్ కార్యదర్శి మంటి రమేష్ మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ మండల ఉపాధ్యక్షులు మొగిలిపాకం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామికి భూమి పూజ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-ప్రకాశం జిల్లా,సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం లోని హరిజనవాడ లో రామాలయం దగ్గర శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఉదయం 10:30 ని " లకు ఘనంగా నర్వహించడం జరిగింది.విగ్రహ దాతలు డాఃఎ బిళ్ళా బ్రహ్మయ్య-ఆశ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ కాలనీలో అత్యధికులు వ్యవసాయం, వడ్రంగి వృత్తులు పై ఆధారపడి జీవనం సాగిస్తారని, దశాబ్దాల క్రితం ఈ ఆలయంలో సీతా, రామ, లక్ష్మణుల "దారువిగ్రహాలు" స్థానికులే(బొడ్డు అంకులు )తయారు చేసి ప్రతిష్ట చేశారని నేడు అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహం కూడా స్థానిక కళాకారుడు దేవా చేతిలో రూపు దిద్దుకుంటోంది అని తెలియజేసారు. కార్యక్రమంలో స్థానిక యువతీ యువకులు గ్రామ ప్రజలు, భక్తులు, సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మతల్లి ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)పటాన్చెరు నియోజకవర్గ అమీన్పూర్ మున్సిపాలిటీ కృష్టారెడ్డి పెట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ గారిని ఆహ్వానించిన కిష్టారెడ్డిపేట్ గ్రామ పెద్దలు. మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ దండ్ల సత్యనారాయణ ఆహ్వాన పత్రికను ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొంతి కృష్ణ ముదిరాజ్, దొంతి దుర్గయ్య ముదిరాజ్,గొల్ల ఆంజనేయులు యాదవ్, ఏర్పుల నర్సింగరావు, సింగారం నర్సింలు ముదిరాజ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కి ఉత్తరాలు రాసిన ఉద్యమ కళాకారులు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యమ కళాకారులు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఉత్తరాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లంవెంకటేశం, బత్తిని రవీందర్ గౌడ్, కళాకారుల గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, భాస్కర్, నాగిళ్ల రాములు తదితరులు పాల్గొని ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేసినారు.

## గడపగడపకు అంబేద్కర్ ఆలోచనా విధానాలు ప్రారంభం

రామచంద్రపురం :రామచంద్రపురం పట్టణంలో శనివారం సాంఘిక సంక్షేమ వసతి గృహమునందు విద్య,ప్రాముఖ్యత,గడపగడపకు అంబేద్కర్ ఆలోచనా విధానాలు కార్యక్రమాన్ని సాయంత్రం 5 గంటలకు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ తనవంతు సహాయాన్ని అందిస్తూ తనను ముందుకు నడిపిస్తున్నారని ఈ సందర్భంగా ఆదర్శ అకాడమీ కరస్పాండెంట్, ప్రజాసేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు కున్నారు.

## చెరువు లో .. అన్నధికారికంగా ట్రాన్స్ఫార్మర్లు

(కారంపూడ చెరువు పోరంబోకు భూమికి.. అనధికారికంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించిన ఘటన కారంపూడి మండలం,నరమాలపాడు గ్రామంలో చోటూ చేసుకుంది. 55 ఎకరాల చెరువును కొంతమంది ఆక్రమించి ... సాగు చేసుకుంటున్నారు. సాగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి... లంచం తీసుకొని.. విద్యుత్ శాఖ అధికారులు యలాంటి పత్రాలు లేకుండా అనధికారికంగా.. ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారులకి.. చెరువు పోరంబోకు అని తెలిసి కూడా.. ట్రాన్స్ఫార్మర్లు బిగించి.. విద్యుత్ కలెక్షన్ ఇచ్చారు. నరమాలపాడు గ్రామంలో... 55 ఎకరాల పెద్ద చెరువును.. కొంతమంది.. ఆక్రమించారంటూ గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు... అక్రమదారుల వద్ద విద్యుత్ అధికారులు లంచం తీసుకొని ... ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారని గ్రామంలో ప్రజలు బహిరంగగా చర్చించుకుంటున్నారు.. గతంలో ఆ చెరువులో మూగజీవులు దాహాన్ని తీర్చుకునేయని గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారు. అలాంటిది ఆ చెరువు లేకపోవడంతో.. ఎండాకాలం మూగజీవులకి దాహం తీర్చుకోవడానికి అవకాశం లేకుండా పోయే అంటూ గ్రామంలో ప్రజలు వాపోతున్నారు.. ఇప్పటికైనా... రెవిన్యూ శాఖ అధికారులు చెరువును స్వాధీనం చేసుకొని.. మూగజీవుల దాహాన్ని తీర్చే విధంగా చెరువును ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం...!

విశాఖపట్నం, సింహాచలం ):ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేసారు.

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

మంచిర్యాల జిల్లా,:బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న బాబుకు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు శ్రీశాంత్ నాన్న పేరు శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ లో సూపర్ వైజర్ గా శ్రీరాంపూర్ లో పని చేస్తున్నాడు.ఆ బాబుకి ఇంటర్ లో 960 మార్కులు వచ్చాయి జేఈఈ ప్రిపేర్ అయ్యే సమయంలో లో అతనికి విపరీతంగా తలనొప్పి రావడంతో వాళ్లు ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించగా తరువాత కరీంనగర్ కిమ్స్, అనంతరం నిమ్స్ హైదరాబాద్ లో ఉన్నాడు. వైద్యులు అతనికి బ్రెయిన్ ట్యూమర్ గా నిర్ధారించారు.బీద కుటుంబం కావడం తో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు, వెంటనే స్పందించి వైద్య ఖర్చుల కోసం వారికి పది వేల రూపాయల మా ట్రస్ట్ సభ్యులు ద్వారా హైదరాబాద్ లో ఉన్న నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సభ్యులు డి ప్రేమ్ కుమార్ మరియు కె. మోహన్ రెడ్డి పాల్గొన్నారు..

## ఈ నెల 4న సిరిపురం శ్రీ షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవం

రామచంద్రపురం:ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి!! కాకినాడ జిల్లా కరప మండలం సిరిపురం లో కొలువైన శ్రీ షిరిడి సాయినాధుని 24వ వార్షికోత్సవ వేడుకలు మార్చి 4వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించేందుకుగాను సన్నాహాలు చేస్తున్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా 4వ తేదీ మంగళవారం ఉదయం05-15 నిమిషాలకు శ్రీ షిరిడి సాయిబాబా వారికి కాకడ హారతిబీ 06-00 గంటలకు సాయిబాబా వారికి సుప్రభాత సేవబీ07-00 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా వారి అభిషేక సేవబీ 08-30 నిమిషాలకు ఉచిత సామూహిక సాయి సత్య వ్రతములు,ఉదయం 10-00 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా వారికి చందనోత్సవము అత్యంత వైభవంగా జరిపించ బడును. కావున భక్తులెల్లరూ తప్పక విచ్చేసి బాబా వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఈ కార్యక్రమాన్ని అనూహ్య రీతిలో జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్తలు చిక్కాల వి.వి.సత్యనారాయణ (దొరబాబు),చిక్కాల సుబ్రహ్మణ్యేశ్వరరావు లు ఒక ప్రకటనలో కోరారు.

# నాసిరకం విత్తనాలు ఇచ్చి మోసాలకు పాల్పడుతున్న పెర్టిలైజర్స్.



జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : : సింజెంటా బహుళ జాతి కంపిని మొక్కజొన్న పంటవేసి నష్టపోయిన పేదరైతు పంటచేలలకు వెళ్లి రైతు లను కలిసిన బి ఎస్ పి ములుగు జిల్లా మండలాలలో గ్రామాలవారిగా పేద రైతులను చేలలలో కలిసి వాళ్ళు నష్టాయిన బాధను చూసి చెలించిపోయిన మండల నాయకుడు సోల్లెటి గణేష్ చారి. వెంకటాపురం(నూగురు ) మండలం లోని బర్లగూడెం, ఆరుగుంటపల్లి , చిరుత పల్లి మరియి గంగారాం గ్రామాల రైతులను కలసిన బి ఎస్ పి నాయకులకు రైతులు గోడు వెళ్ళబోసుకున్నారు. మొక్కజొన్న పంట దిగుబడి మంచిగా వచ్చి రైతులకు లాభాదయాకంగా ఉండి అప్పులు తిరి ధనవంతులు అయితరని చెప్పి సింజెంటా బహుళజాతి కంపెనీలు ఫర్టిలైజర్ షాప్ వ్యాపారస్తులు రైతులకు నాసిరకం విత్తనాలు ఇచ్చి పంట వేయించారు. మొక్కజొన్న గింజ పెట్టన కాడినుండి ఫర్టిలైజర్ షాప్ వాళ్ళు మందులకు అధిక రేట్ వేసి మొక్కజొన్న చేనుకు మందులు కొట్టించారు. ఎరువు మందులకు అధిక వడ్డీ వేసి రైతులకు ఇస్తే! రైతులు చేనుకు పురుగు మందులు ట్యాంక్ తో కొట్టి, ఎరువు మందులు భూమిలోచల్లి నీటితడికట్టి జాగ్రత్త గా చూసుకొని మొక్కను పెంచితే! కంకి ఇరవటానికి కూలీలను పెట్టి మొక్కజొన్న కంకులు ఇరిస్తే, మొక్కజొన్న కంకులకు గింజలు లేవు వట్టి బొండలు మిగిలినవి. గింజలు లేని బొండలను బి ఎస్ పి నాయకులకు చూపించి విలపించారు. 15 రోజుల క్రితం జిల్లాకలెక్టర్ మండలాలకు వచ్చి మండల అధికారులను బడా వ్యాపారస్తులను కలసి మంతానలు జరిపి వెళ్లారేగాని పేద రైతుల గోడు వినిపించుకోలేదు కనీసం పంట చెలలో కొచ్చి పంటను చూడలేదు అధికారులకు జిల్లాకలెక్టర్ కు పిరియాదులు ఇచ్చిన ప్రయోజనం లేకపోయినది. ఎకరానికి 4 టన్నులు వస్తదని చేప్పిన దలారులు, మొక్కజొన్న ఏపుగా పెరిగిందే గాని ఎకరానికి ఒక్క టన్ను కూడా రాలేదని బాదను బి ఎస్ పి నాయకులతో గోడు వెల్లబోసుకున్నారు. బి ఎస్ పి నాయకులు రైతు బాదలు ప్రత్యక్షంగా చూసి మాట్లాడుతూ! ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా? ప్రజల చేత ఏనుకోబడిన మ్మెల్యే పేద రైతులను పట్టించుకోకుండా రైతుల కష్టాన్ని శాసనసభ్యుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లవలిసి ఉంది కాని పే ద రైతుల పై బాధ్యత లేకుండా వ్యవహరించటం మంచిది కాదని , అధికారులు ప్రతిపక్షం సింజంట కంపెనీ వ్యాపారస్తులకు వంత పాడటం రైతులను విస్మరించట మే నని, పెద రైతులకు ఎకరానికి రూ. రెండు లక్షలు చెల్లించాలి అని, మోసం చేసిన సింజంట విత్తనాలు ఇచ్చిన ఫర్టిలైజర్ షాపులపైచర్యలు తీసుకోవాలని ప్రామిసరీ నోట్ పై రైతుల సంతకాలు తీసుకొని దలారీలు మోసాలకు పాల్పడి వందల కోట్లు దోచుకుంటున్నారు. రైతులకు న్యాయం జరిగేవరకు న్యాయపోరాటం చేస్తాం అని సోల్లెటి గణేష్ చారి అన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, మండల నాయకుడుకొప్పుల బాబురావు మరియు రైతులు పాలుగోనారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ కుమార్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందినా బెగరి లక్ష్మీ శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు హైదరాబాద్ లో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఆదివారం బెగరి లక్ష్మీ కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బెగరి లక్ష్మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్,ప్రకాష్, దేవరాజ్,మసాని పెట్ చిన్న సాయిలు, మెంబర్ కాశిరం,గౌతమ్, విట్టల్, రమేష్,శేఖర్, రమేష్ ,పోతురాజు సాయిలు, కొల్పుల కాశిరం,సాయిలు తదితరులు ఉన్నారు.

# : ఘనంగా సూరారం గజానంద్ జన్మదిన వేడుకలు,





కుత్బుల్లాపూర్ శుభోదయం న్యూస్ :సూరారం యూత్ బజరంగ్ దళ్ నాయుకులు గజానంద్ జన్మదిన వేడుకలు విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన మిత్రులు తో పాటు కలిసి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికి ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు గజా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ కాలనీ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి , వారల నవీన్ , ఏరుకుల్ రాజు , రాజు గౌడ్ , జైరామ్ , మల్లారెడ్డి , శివ కుమార్ , అశోక్ , షఫీ , జగన్ , పవన్ , అభిలాష్ , తదితురులు పాల్గొన్నారు....

# ప్రేమ పెళ్లి నేరమా? సంగెం పోలీసుల పక్షపాతం ఏంటి?



సంగెం. (శుభోదయం న్యూస్) : మండలంలోని కాట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వడ్డెరగూడెంలో ప్రేమ వివాహం చేసుకున్నందుకు ఒక ఇంటిని ధ్వంసం చేసి శాంతిభద్రతలు లేకుండా అధికార పార్టీ వర్గం భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అయినా పోలీసులు మాత్రం వారికి కొమ్ముకాస్తున్నారని వడ్డెర గూడెం ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు ప్రేమ పెళ్లి చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు ఆశ్రయం కల్పించాల్సింది పోయి వారి బంధువులు చింతలపల్లి లో ఉంటే వారి మీద అక్రమ కేసు పెట్టారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే వడ్డెర గూడెంలోని ఆలకుంట ఎల్లయ్య కొడుకు ఆలకుంట అరుణ్ 22, వల్లపు సాంబమూర్తి కూతురు సుస్మిత 19 ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. అనంతరం రక్షణ కోసం సుబేదారి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆశ్రయం





కల్పించాలని వేడుకున్నారు. కానీ సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అరుణ్ ఇంటిని సుస్మిత బంధువులు ఇంకొంతమంది వ్యక్తులు ఇంట్లో సామాగ్రిని ఫ్రిడ్జ్ ని, ద్విచక్ర వాహనాన్ని, ఇంటి మీద పెంకులను, ఆహార సామాగ్రిని, ఇంటి గోడలను, ఇంట్లో ఉన్న అన్ని వస్తువులను ధ్వంసం చేశారు. అంతకు ముందు రోజు ఈ విషయమై 100 కు ఫోన్ చేసినా వారి మీద కేసు పెట్టడానికి పోలీసులు తాత్సారం చేశారని అందువల్ల ఆదివారం పెళ్లికూతురు వర్గం పెళ్లి కుమారుని ఇంటిని ధ్వంసం చేశారని పోలీసుల మీద ఆరోపణలు చేస్తున్నారు. మరి పోలీసులకు ఆ వర్గం మీద ఎందుకంత ప్రేమ? వారి కేసు నమోదు చేసినప్పుడు వీరిచ్చిన పిటిషన్ మీద కూడా ఎందుకు కేసు నమోదు చేయలేదనేది ప్రశ్నార్థకం? ఇలాంటివి అదే వడ్డెర గూడెం లో గతంలో రెండు మూడు జరిగినప్పటికీ పోలీసులు మాత్రం సరిదిద్దుకునే ప్రయత్నం చేయడం లేదనేది గూడెం ప్రజలు ఆరోపిస్తున్నారు. గూడెంలో శాంతి భద్రతలు కరువై ఓ వర్గం వారికి వత్తాసు పలుకుతూ వారు చెప్పిన విధంగా పోలీసులు పని చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిజ నిర్ధారణ చేసి ప్రేమ జంటకు ఆశ్రయం కల్పిస్తూ శాంతిభద్రతలను నెలకొల్పాలని పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయమై పోలీస్ అధికారులను వివరణ కోరగా ఇరువర్గాలకు సమన్యాయం చేస్తామని చట్టం ఏ ఒక్కరి చుట్టం కాదని సంగెం ఎస్సై నరేష్ తెలిపారు.

నాసిరకం విత్తనాలు ఇచ్చి మోసాలకు పాల్పడుతున్న పెర్టిలైజర్స్.



జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : సింజెంటా బహుళ జాతి కంపిని మొక్కజొన్న పంటవేసి నష్టపోయిన పేదరైతు పంటచేలలకు వెళ్లి రైతు లను కలిసిన బి ఎస్ పి ములుగు జిల్లా మండలాలలో గ్రామాలవారిగా పేద రైతులను చేలలలో కలిసి వాళ్ళు నష్టాయిన బాధను చూసి చెలించిపోయిన మండల నాయకుడు సోల్లెటి గణేష్ చారి. వెంకటాపురం(నూగురు ) మండలం లోని బర్లగూడెం, ఆరుగుంటపల్లి , చిరుత పల్లి మరియి గంగారాం గ్రామాల రైతులను కలసిన బి ఎస్ పి నాయకులకు రైతులు గోడు వెళ్ళబోసుకున్నారు. మొక్కజొన్న పంట దిగుబడి మంచిగా వచ్చి రైతులకు లాభాదయాకంగా ఉండి అప్పులు తిరి ధనవంతులు అయితరని చెప్పి సింజెంటా బహుళజాతి కంపెనీలు ఫర్టిలైజర్ షాప్ వ్యాపారస్తులు రైతులకు నాసిరకం విత్తనాలు ఇచ్చి పంట వేయించారు. మొక్కజొన్న గింజ పెట్టన కాడినుండి ఫర్టిలైజర్ షాప్ వాళ్ళు మందులకు అధిక రేట్ వేసి మొక్కజొన్న చేనుకు మందులు కొట్టించారు. ఎరువు మందులకు అధిక వడ్డీ వేసి రైతులకు ఇస్తే! రైతులు చేనుకు పురుగు మందులు ట్యాంక్ తో కొట్టి, ఎరువు మందులు భూమిలోచల్లి నీటితడికట్టి జాగ్రత్త గా చూసుకొని మొక్కను పెంచితే! కంకి ఇరవటానికి కూలీలను పెట్టి మొక్కజొన్న కంకులు ఇరిస్తే, మొక్కజొన్న కంకులకు గింజలు లేవు వట్టి బొండలు మిగిలినవి. గింజలు లేని బొండలను బి ఎస్ పి నాయకులకు చూపించి విలపించారు. 15 రోజుల క్రితం జిల్లాకలెక్టర్ మండలాలకు వచ్చి మండల అధికారులను బడా వ్యాపారస్తులను కలసి మంతానలు జరిపి వెళ్లారేగాని పేద రైతుల గోడు వినిపించుకోలేదు కనీసం పంట చెలలో కొచ్చి పంటను చూడలేదు అధికారులకు జిల్లాకలెక్టర్ కు పిరియాదులు ఇచ్చిన ప్రయోజనం లేకపోయినది. ఎకరానికి 4 టన్నులు వస్తదని చేప్పిన దలారులు, మొక్కజొన్న ఏపుగా పెరిగిందే గాని ఎకరానికి ఒక్క టన్ను కూడా రాలేదని బాదను బి ఎస్ పి నాయకులతో గోడు వెల్లబోసుకున్నారు. బి ఎస్ పి నాయకులు రైతు బాదలు ప్రత్యక్షంగా చూసి మాట్లాడుతూ! ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా? ప్రజల చేత ఏనుకోబడిన మ్మెల్యే పేద రైతులను పట్టించుకోకుండా రైతుల కష్టాన్ని శాసనసభ్యుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లవలిసి ఉంది కాని పే ద రైతుల పై బాధ్యత లేకుండా వ్యవహరించటం మంచిది కాదని , అధికారులు ప్రతిపక్షం సింజంట కంపెనీ వ్యాపారస్తులకు వంత పాడటం రైతులను విస్మరించట మే నని, పెద రైతులకు ఎకరానికి రూ. రెండు లక్షలు చెల్లించాలి అని, మోసం చేసిన సింజంట విత్తనాలు ఇచ్చిన ఫర్టిలైజర్ షాపులపైచర్యలు తీసుకోవాలని ప్రామిసరీ నోట్ పై రైతుల సంతకాలు తీసుకొని దలారీలు మోసాలకు పాల్పడి వందల కోట్లు దోచుకుంటున్నారు. రైతులకు న్యాయం జరిగేవరకు న్యాయపోరాటం చేస్తాం అని సోల్లెటి గణేష్ చారి అన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, మండల నాయకుడుకొప్పుల బాబురావు మరియు రైతులు పాలుగోనారు.

# సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం : ఎమ్మెల్సీ లక్ష్మణరావు



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): సమాజంలో ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రెంటచింతల సెయింట్ జోసెఫ్స్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయిని చిన్నమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు చిన్నమ్మను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అయితే ఉద్యోగ నిర్వహణలో నిబద్ధతతో చేసిన సేవలే పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తాయని అలాంటి వారిలో ఉపాధ్యాయిని చిన్నమ్మ ఒకరని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదే అయినా విద్యార్థుల భవిష్యత్తు దిశానిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ అక్షరాస్యత సాధించడానికి చిన్నమ్మ సేవలు సమాజానికి ఎంతో అవసరమని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విచారణ గురువులు వై యల్ మర్రెడ్డి, వై భరత్ రెడ్డి,ఎంఈఓ లు ఏసుబాబు, శివ నాగేశ్వరరావు పలుగురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపీలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు



అమరావతి, శుభోదయం న్యూస్ : ఏపీలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. వారం రోజుల నుంచి రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దీంతో మార్చి మొదటి వారం నుంచే ఒంటిపూట బడుల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. దీనిపై విద్యాశాఖ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## అభిమానులు కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న.... లోక్ సభ ప్యానెల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



బాపట్ల జిల్లా:(శుభోదయం న్యూస్ ): పుట్టినరోజు సందర్భంగా చీరాల నియోజకవర్గంలోని కోటయ్య అనాధ వృద్ధ శరణాలయం నందు కూటమి నాయకులుఅభిమానులు కార్యకర్తల సమక్షంలో జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానెల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ శ్రీ సలగల రాజశేఖర్ గారు పెద్ద ఎత్తున కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంనందు లోక్ సభ ప్యానల్ స్పీకర్ శ్రీ కృష్ణ ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు



బాపట్ల జిల్లా (శుభోదయం న్యూస్ ): బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ శ్రీ కృష్ణ ప్రసాద్ గారి జన్మదినోత్సవ వేడుకలు చీరాలలోని ఊటుకూరి వెంకటసుబ్బమ్మ వెల్ఫేర్ సొసైటీ వారి పాండురంగ వృద్ధాశ్రమం నందు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మెన్ శ్రీ సలగల రాజశేఖర్ బాబు గారు చీరాల నియోజకవర్గ అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీ గారు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు చీరలు లుంగీలు పండ్లు స్వీట్స్ బిస్కెట్స్ చాక్లెట్లు అందజేసినారు మరియు మధ్యాహ్నం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించినారు.

# పెంట్యాల సుబ్బాయమ్మ. 7వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం...



ఒంగోలు,(శుభోదయం న్యూస్ ):స్వర్గీయ పెండ్యాల సుబ్బాయమ్మ 7వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో శివం శరణాలయంలోని వృద్ధులతో పాటు శివం సంచార వాహనం ద్వారా అనాధలకు యాచకులకు 300 మందికి భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేల ప్రోలు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కొమ్మి రమణయ్య మాట్లాడుతూ పెండ్యాల సుబ్బాయమ్మ వర్ధంతి కి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నగరంలోని పేదలకు అన్నదానం తో పాటు శివం శరణాలయం నందు వృద్ధులకు పండ్లు కాయలు పంపిణీ తో పాటు అన్నదానం నిర్వహించి మానవత్వం చాటారని తెలిపారు సుబ్బాయమ్మ పవిత్ర ఆత్మ శాంతి కలగాలని కోరుతూ నివాళులర్పించారు . ఈసేవ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, సుబ్బాయమ్మ కుమార్తె చాగంటి వెంకటరత్నం. మనవరాలు మారెళ్ళ రాజేశ్వరి .పేల ప్రోలు చిలకమ్మా .ధనాల విజయలక్ష్మి కొమ్మిచెంచమ్మ రాధిక , తదితరులు పాల్గొంటున్నారు.

## బీసీల ఆశయాల కోసం ఐక్యత కోసం చివరిదాకా కృషి

### బిసి సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్



శుభోదయం న్యూస్, బాపట్ల: బిసి సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం బీసీల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అదేవిధంగా నూతన కమిటీలకు శ్రీకారం చుట్టామని కమిటీలు బీసీ సోదరులు ప్రతి ఒక్కరు కూడా అవకాశం ఉందని దయచేసి కమిటీలకు సహకరిస్తారని అదేవిధంగా జిల్లాలో ఉన్న బీసీల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని గత 18 సంవత్సరాల నుంచి బీసీల సమస్యలపై బీసీలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఎక్కడ ఆర్థికంగా నష్టపోయిన మాకు తోచినంత సహాయ సహకారాలు అందించామని రాబోయే రోజుల్లో మరింత ఉద్ధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు,

## మానవత్వం చాటుకున్న మంత్రి సవిత



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్ ): పెనుకొండ , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మరోసారి మానవత్వం చాటుకున్నారు. తీవ్రంగా గాయపడి బాధతో విలవిలాడుతూ, రోడ్డుపై నిస్సహాయంగా పడివున్న వ్యక్తిని గుర్తించి తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి పంపించారు. అక్కడితో తన పని అయిపోయిందని భావించకుండా, బాధ్యయుతమైన నాయకురాలిగా స్పందిస్తూ, ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేశారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. మంత్రి సవిత స్పందించిన తీరును చూసి స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ సంఘటన పెనుకొండ పట్టణంలో శనివారం




చోటుచేసుకుంది. పట్టణంలో ఓ పెళ్లి కార్యక్రమానికి హాజరైన మంత్రి సవిత తన స్వగ్రహానికి పయనమయ్యారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కు రాగానే, రోడ్డుపై యాక్సిండ్ గురైన వ్యక్తి నిస్సహాయంగా పడిఉండడాన్ని మంత్రి గమనించారు. తక్షణమే తన కాన్వాయ్ ను ఆపి, క్షతగాత్రుడిని పరిశీలించారు. తీవ్రగాయం కావడంతో విలవిలలాడుతున్న బాధితుడిని తన ఎస్కార్ట్ వాహనంలో ఎక్కించి, స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులకు ఫోన్ చేసి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనకు బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలపాలని స్పష్టం చేశారు. మంత్రి సవిత ఆగమేఘాలపై స్పందించిన తీరును చూసి పెనుకొండ వాసులు అభినందించారు. గతంలోనూ పలు ప్రమాద సంఘటనలో మంత్రి స్పందించిన తీరును గుర్తు చేసుకుంటూ, ప్రశంసలు కురిపించారు.

## పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్‌లో యోగ శిబిరం పోలీసుల ఫిట్‌నెస్‌కు కొత్త దిశ





దోర్నాల మండలం రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వి. మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో యోగ కార్యక్రమం నిర్వహించబడింది. పోలీసుల ఫిట్‌నెస్‌ను అభివృద్ధి చేసేందుకు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక యోగ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి. మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొని యోగ సాధన చేశారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కోసం యోగ ఎంతో ఉపయోగకరమని ఎస్సై మహేష్ పేర్కొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి




దోర్నాల మండలా రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ )బీప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని సిపిఎం ఆఫీస్ నందు కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా దగ్గుపాటి సోమయ్య గారు మార్కాపురం ఏరియా కార్యవర్గ సభ్యులు పాల్గొని ఈ ప్రాంతంలో ఉన్న శ్రీ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 28వ తారీకు జరిగినటువంటిబడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించి త్వరగా పూర్తిచేస్తుంది అనుకున్న ఈ ప్రాంత ప్రజలకు నిరాశ ఎదురైందని కేవలం 309 కోట్లు మాత్రమే కేటాయించారని ఎద్దేవ చేశారు ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యు లకు లేదని ఇది ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో మేము రైతులను ప్రజలను మమేకం చేసి విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి దోర్నాలమండల కార్యదర్శి సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి ఏసేపు కార్యకర్తలు దావీదు సుంకన్న పిచ్చయ్య పాల్గొన్నారు

## ఎం పీ బి కే సమక్షంలో వైసిపి నుండి టీడీపీలోకి చేరిన 12 కుటుంబాలు



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్)పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డి మరియు ఆయన



అనుచరులు మొత్తం 12 కుటుంబాలు స్థానిక సర్పంచ్, సువర్ణ మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్తరెడ్డిఆధ్వర్యంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి 12 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల మున్సిపాలిటీకి భారంగా మారిన కలెక్టరేట్లో పని చేస్తున్న రిజర్వుడ్ వర్కర్స్

### బాపట్ల జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి డా గుదేరాజారావు



(శుభోదయం న్యూస్) మార్చి 2 బాపట్ల పట్టణం : బాపట్ల జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి డా గుదేరాజారావు మాట్లాడుతూ ప్రతి నెల వారి జీతాల కోసం జనరల్ ఫండ్ నుండి 3 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న బాపట్ల పురపాలక సంఘం వీరిని గత ప్రభుత్వంలో పురపాలక సంఘ సానిటరీ ఇన్స్పెక్టర్ గా ఉన్న అధికారి ఉద్యోగాల పేరుతో వారి దగ్గర నుండి డబ్బులు తీసుకొని విధుల్లో పెట్టగా వీరిలో సగానికి పైగా వారి బంధువులనే నియమించుకున్నాడుపురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికుల కొరత ఎక్కువగా ఉంది, పురపాలక సంఘం జనరల్ ఫండ్స్ నుండి 3 లక్షలురూపాయలు పారిశుద్ధ్యం కార్మికుల కోసం ఖర్చు చేస్తే పారిశుద్ధ్యం కార్మికుల కొరత బాపట్ల మున్సిపాలిటీలో తిరిగినట్టు అవుతుంది ఒక 20 మందికి ఉపాధి కల్పించినట్లు అవుతుందిఇకనైనా ప్రజాధనం వృధా కాకుండా కూటమి ప్రభుత్వ నాయకులు మరియు అధికారులు ప్రజాధనం కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

## గనిశెట్టి గోవిందరాజులు సేవలు అజరామరం పెద్దాపురం శాసనసభ్యులు శ్రీ నిమ్మకాయల చినరాజప్ప....

అమలాపురం(:ఉప్పలగుప్తం (02-03-25):వ్యక్తులు తమ జీవితకాలంలో చేసిన సేవలు అజరామరంగా నిలుస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి(హోం శాఖ)పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు.సన్నవిల్లి గ్రామంలో పితృ వియోగంతో బాధపడుతున్న అయినవిల్లి మాజీ జడ్.పి.టి.సి శ్రీమతి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ కుటుంబ సభ్యులును ఆయన పరామర్శించి,ఓదార్చారు.అన్నపూర్ణ తండ్రి గనిశెట్టి గోవిందరాజు(నానయ్యకాపు)చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు.ఆనాటి తరంలో బీ.ఏ ఆనర్స్ డిగ్రీ పొంది,50 ఏళ్ళ క్రితమే ప్రభుత్వ ఉద్యోగం చేసి,కోనసీమ వ్యాప్తంగా ఎందరో ప్రజలకు ఆరోగ్య,సిద్ధాంత,వాస్తు విషయాలలో సేవలందించిన గోవిందరాజులు చిరస్మరణీయులు అని ఆయన అన్నారు.ఆయన వెంట గనిశెట్టి సుబ్బారావు(కొత్తపల్లి కర్ణం), నిమ్మకాయల రాంమోహన్ రావు,గంగుమళ్ళ చంటి బాబు,గనిశెట్టి అర్జున్ కృష్ణారావు . జి. భోగురాజుఉన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్ ):విద్యార్థి దశలోనే బాలికా,మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాది మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొ న్నారు.ఆదివారం స్థానిక సమీకృత బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు జరిగే ప్రత్యేకమైన కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్షా,మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు.కార్యక్రమం లో చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం



కల్పించిన చట్టాలు, మహిళలు, యువతులు,చిన్నారుల రక్షణకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాల పై అవగాహన కలిగించారు.ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా 0-18 సంవత్సరాల లోపు బాలికలందరు చదువుకోవాలని పి.సి పల్లి మండల విద్యాధికారి సంజీవ్ అన్నారు.లింగవివక్షత పై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా గృహహింస,వరకట్న వేధింపులు,లైంగిక దాడులు అక్రమ రవాణా,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,బాల్య వివాహాలు నిషేధం అలాగే మహిళా హెల్ప్ లైన్ 181,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930,పోలీస్ 100,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 హెల్ప్ లైన్ నెంబర్ల గురించి వివరించారు.అనంతరం బాలికల ఆత్మ రక్షణ కొరకు కరాటే మాస్టర్ రాజేష్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పి సి పల్లి మండల విద్యాధికారి సంజీవ్,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, బాలికలు పాల్గొన్నారు.

## మంత్రి సవిత సమక్షంలో వైసిపి నుండి 200 కుటుంబాలతో టిడిపిలో చేరిన గోరంట్ల సర్పంచ్ సరోజనాగేనాయక్

### టిడిపి చేపట్టిన అభివృద్ధి సంక్షేమం చూసి టిడిపిలో చేరు తున్నాం అని తెలిపిన సరోజ నాగేనాయక్



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్ ) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం చూసి ఆకర్షితులై బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ పెనుకొండ నియోజకవర్గంను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం చూసి మంత్రి సమక్షంలో టిడిపిలో చేరడం ఆనందంగా ఉందని సర్పంచ్ సరోజనాగేనాయక్ తెలిపారు. ఆదివారం పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు గోరంట్ల మండలం వైసిపి పార్టీ నుండి సర్పంచ్ సరోజనాగేనాయక్ తో పాటు200 కుటుంబాలు మంత్రి సమక్షంలో టీడీపీ లోకి చేరాయి. వీరందరికీ మంత్రి కవితమ్మ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలోచేరిన వారు టిడిపి



అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని తెలిపారు.త్వరలో పార్టీలోకి మరిన్ని చేరికలు జరుగుతాయని,చేతనైతే వలసలు ఆపుకోండి అంటూ వైసీపీ నాయకులకు మంత్రి సవాల్ విసిరారు.ప్రతిపక్ష హోదా ఇచ్చేది ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో కాదు ప్రజలంటూ జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన సర్పంచ్ సరోజ బాయ్ భర్త నాగేనాయక్ మాట్లాడుతూ గతంలో కొన్ని అనివార్య కారణాలవల్ల వైసిపి పార్టీలోకి చేరామని తిరిగి సొంత గూటికి టిడిపిలోకి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే,సాధ్యమని అందుకే మంత్రి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరామని, గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీకి రావాల్సిన నిధులను పక్కదోవ పట్టించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలోనే మా గోరంట్ల మండలంకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.అభివృద్ధి ,సంక్షేమం ఆకర్షితులై పార్టీలోకి రావడం ఈ సందర్భంగా త్వరలో నియోజకవర్గం నుండి అనేకమంది చేరే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ అధినేత చైతన్య రాజును పరామర్శించిన అమలాపురం మీడియా

అమలాపురం:మాతృ వియోగంతో విచారంలో వున్న అమలాపురం కిమ్స్ అధినేత కలిదిండి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ను అమలాపురం పాత్రి కేయులు ఆదివారం పరామర్శించారు . ఆయన తల్లి కలిదిండి లక్ష్మి కాంతమ్మ గతనెల 17 వతేదీన మృతిచెందారు. పరామర్శించినవారిలో బోళ్ల సతీష్ బి ఎ జె డబ్ల్యు రెడ్డి బాబు కొండేపూడి సత్యనారాయణ కడలి సూరిబాబు సుబ్బారావు హరిబాబు , మూర్తి, సామ్యేల్ ,సాయి, పి వెంకటేశ్వరరావు (పి వి) ద డాల త్రిమూర్తులు తదితరులున్నారు.

# టెస్లా కార్యాలయాల ఎదుట నిరసనలు




వాషింగ్టన్ : మస్క్‌కి వ్యతిరేకంగా అమెరికాలోని టెస్లా కార్యాలయాల ఎదుట ఆందోళనకారులు ఆదివారం భారీ నిరసన చేపట్టారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించేందుకు అమెరికా అధ్యక్షులు ట్రంప్ నియమించిన డోజ్‌ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉత్తరఅమెరికా, ఐరోపాలో ట్రంప్ విధ్వంసకర పాత్రకు పెరుగుతున్న వ్యతిరేకతకు ఈ ప్రదర్శనలు నిదర్శనం. దీనిలో భాగంగా టెస్లా కొనుగోళ్లను అడ్డుకోవాలని, ఆటంకం కలిగించాలని ఆందోళనకారులు భావిస్తున్నారు. శనివారం 50 కంటే ఎక్కువ ప్రదర్శనలు జరిగినట్లు టెస్లా వెబ్ సైట్ పేర్కొంది. ఇంగ్లండ్, స్పెయిన్ మరియు పోర్చుగల్‌లతో పాటు యునైటెడ్ స్టేట్స్‌లోని పలు ప్రాంతాల్లో మరిన్ని నిరసనలు చేపట్టనున్నట్లు ఆందోళనకారులు పేర్కొన్నారు. టక్సన్, అరిజోనా సహా సెయింట్ లూయిస్, న్యూయార్క్ నగరం, డేటన్, ఒహియోబీ షార్లెట్, మరియు పాలో ఆల్టో, కాలిఫోర్నియాల్లో ఇటీవల ప్రదర్శనలు జరిగినట్లు వార్తానివేదికలు తెలిపాయి. కొంతమంది టెస్లా యజమానులు తమ వాహనాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. యూదు సమూహాలు మరియు పరిశీలకులు యూదు వ్యతిరేకత పెరుగుతుందని భయపడుతున్నారు. ఇటీవల ట్రంప్, మస్క్‌లు వేల సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగుల తొలగించడంతో పాటు ఒప్పందాలను రద్దు చేశారు. యుఎస్ఏజన్సీఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్‌తో సహా ప్రభుత్వ విభాగాలను మూసివేశారు. మస్క్ చర్యలు అమెరికా బడ్జెట్‌ను నియంత్రించడానికి, తన సందపను పటిష్టపరుచుకోవడానికి మార్గాలను అందిస్తున్నాయని, కాంగ్రెస్‌ను ధిక్కరిస్తున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. మస్క్ ముఖ్యంగా స్పేస్ ఎక్స్, సోషల్ మీడియా ఎక్స్‌లను విస్తరించేందకు యత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు.

# బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు రద్దు

**బీచ్ నిర్వహణ అధ్వానంగా మారడంతో ఎఫ్ఈఈకి కొందరు ఫిర్యాదు**

**గుర్తింపు రద్దు కావడంతో జెండాలను కిందికి దించేసిన అధికారులు**



ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. రుషికొండ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫాగ్ బీచ్‌గా ధ్రువీకరిస్తూ 2020లో డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ సర్టిఫికెట్ అందించింది. అయితే, కొంతకాలంగా ఇక్కడి బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు అధ్వానంగా తయారుకావడం, నడక మార్గాలు దెబ్బతిన్న విషయాన్ని గుర్తించిన కొందరు ఫొటోలతో ఎఫ్ఈఈ సంస్థకు గత నెల 13న ఫిర్యాదు చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన సంస్థ రుషికొండ బీచ్‌కు బ్లూ ఫాగ్ గుర్తింపును రద్దు చేసింది. దీంతో పర్యాటక శాఖ అధికారులు నిన్న తీరంలోని జెండాలను కిందికి దించేశారు. కాగా, ఏడాది క్రితం వరకు బీచ్‌ను నిర్వహణను చూసుకున్న సంస్థ నిర్వహణ ఒప్పందం ముగియడంతో తప్పుకుంది.

# ఆర్ఎస్ఎస్ చీఫ్‌ని అడిగే ధైర్యం షిండేకు ఉందా



ముంబయి : ఇటీవల ముగిసిన ప్రయాగ్‌రాజ్‌కుంభమేళాపై శివసేన, శివసేన (యుబిటి)ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కొందరు హిందువలమని చెప్పుకుంటారని, కానీ కుంభమేళాకు మాత్రం వెళ్లలేదని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యలపై ఆదివారం రాజ్యసభ సభ్యులు సంజయ్ రౌత్ కౌంటరిచ్చారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ని ప్రశ్నించే ధైర్యం షిండేకు ఉందా, ఆయన హిందువు కాదా అని ప్రశ్నించారు. హిందూధర్మపరిరక్షణ గురించి మాట్లాడే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కుంభమేళాలో స్నానం చేసిన ఫోటోలు చూడలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్ ముఖ్యనేతలు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, గురుగోల్వాల్కర్, బాలాసాహెబ్ దేవరాస్, రజ్జుభయ్యా, కె.ఎస్. సుదర్శన్‌లు పవిత్ర సంగమంలో స్నానాలు చేస్తున్న ఫోటోలు చూడలేదని అన్నారు. ప్రధాని మోడీ కుంభమేళాలో స్నానం చేస్తున్న ఫోటోను చూశాను. కానీ ప్రధాని కాకముందు ఆయన కుంభమేళాను సందర్శించిన ఫోటోలు తాను చూడలేదని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. షిండేకు హిందూత్వం గురించి వివరించాలని బిజెపిని కోరారు. అయితే తమ పార్టీ నకిలీ హిందూత్వ, పబ్లిసిటీ స్టంట్‌లను నమ్మదని అన్నారు. మిగిలిన బిజెపి మంత్రులు కుంభమేళాకు ఎందుకు వెళ్లలేదని షిండేను నిలదీశారు.

# కొనసాగుతున్న సహాయక చర్యలు




డెహ్రాడూన్ : హిమపాతం ఘటనలో గల్లంతైన నలుగురు బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ) కార్మికుల కోసం సైన్యం ఆదివారం స్నిఫర్ డాగ్స్, హెలికాప్టర్‌ను రంగంలో దింపింది. ఢిల్లీ నుండి గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జిపిఆర్) వ్యవస్థను సహకారం అందించనుందని చమోలీ జిల్లా మెజిస్ట్రేట్ సందీప్ తివారీ పేర్కొన్నారు. రాష్ట్రవిపత్తు నిర్వహణ దళం (ఎస్‌డిఆర్ఎఫ్), జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఆర్ఎఫ్) బృందాలు ఎంఐ-17 హెలికాప్టర్, స్నిఫర్‌డాగ్స్‌తో హిమపాతం జరిగిన ప్రదేశానికి చేరుకున్నాయని అన్నారు. సహాయక చర్యలు వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని అన్నారు. ఉత్తరాఖండ్‌లో చమోలీ జిల్లాలోని సరిహద్దు గ్రామం మానా సమీపంలో శుక్రవారం ఉదయం ఆకస్మిక హిమపాతం సంభవించడంతో బిఆర్‌కు చెందిన కార్మికులు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. భారీ హిమపాతంతో శిబిరం మొత్తం పూర్తిగా మంచులో కూరుకుపోయింది. నిర్మాణ పనుల్లో మొత్తం 57 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో ఇద్దరు సెలవుపై వెళ్లారని మొదట అధికారులు ప్రకటించారు. అయితే హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన వారిలో ఒకరు తన యజమానులకు చెప్పకుండా అనధికార సెలవుపై వెళ్లారని, దీంతో హిమపాతం బారిన పడిన కార్మికుల సంఖ్య 55 నుండి 54కి సవరించినట్లు అధికారులు తెలిపారు. అధికారిక సమాచారం ప్రకారం.. నలుగురు మరణించగా, నలుగురు గల్లంతయ్యారు.

# మాట మార్చుతున్న ట్రంప్!



జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే డోనాల్డ్ ట్రంప్ మాటలు మారుతున్నాయి, అలాంటి వారు మడమతిప్పటమే తరువాయి. సహజంగానే వ్యాపారి అయిన ఆ పెద్దమనిషి తనదైన శైలిలో అందరితో బేరసారాలాడుతున్నాడు, బిస్కెట్లు వేస్తున్నాడు. ఏది లాభసాటిగా ఉంటే దాన్నే అనుసరిస్తాడు. అధికారాన్ని చేపట్టిన నెల రోజుల తరువాత బుధవారం నాడు తొలిసారిగా ట్రంప్ మంత్రివర్గ తొలి సమావేశాన్ని ఏర్పాటుచేశాడు. ఖనిజాల మీద ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఉక్రెయిన్ భద్రత గురించి సాధారణం కంటే ఎక్కువగా ఎలాంటి హామీలు ఇవ్వటం లేదని ట్రంప్ చెప్పాడు. అంతేకాదు, శాంతి ఒప్పందం కుదరాలంటే పుతిన్ కొన్ని రాయితీలకు అంగీకరించాల్సి ఉంటుందని కూడా చెప్పాడు. ఒకవైపు స్తంభింపచేసిన నిధులపై ఆంక్షలను ఎత్తివేస్తూ ఆయు ధాలు కొనుగోలు చేసేందుకు తైవాన్‌కు అవకాశం కల్పించిన ట్రంప్ దాని రక్షణ గురించి అడగ్గా వ్యాఖ్యానించేందుకు నిరాకరించటమే కాదు, చైనా పెట్టుబడులను అమెరికాకు ఆహ్వాని స్తున్నట్లు చెప్పాడు. ఇది అమెరికా వైఖరికి భిన్నంగా ఉంది. అందించిన మిలిటరీ, ఆర్థిక సాయాన్ని తీర్చే స్థితిలో ఉక్రెయిన్ లేనందున అక్కడ ఉన్న 500 బిలియన్ డాలర్ల విలువగల విలువైన ఖనిజాలు, సహజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. తీరా ఇప్పుడు వాటిని వెలికి తీసేందుకు రెండు దేశాలు కలసి ఒక సంస్థను ఏర్పాటుచేసి తద్వారా వచ్చే రాబడిలో సగాన్ని దాని ద్వారా ఉక్రెయిన్ రక్షణ, పునర్‌నిర్మాణానికి ఖర్చు చేయాలని అంగీకరించినట్లు చెబుతున్నారు. అమెరికా ఇచ్చిన సాయానికి అది ఖనిజాలను స్వాధీనం చేసుకుంటే తామిచ్చినదాని సంగతేమిటనే ప్రశ్న నాటోలోని ఐరోపా ధనిక దేశాల నుంచి రావటం అనివార్యం. అందువలన ఉమ్మడి సంస్థ పేరుతో అమెరికా పెత్తనంలోకి వెళ్లేట్లుగా చూస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఒకటి స్పష్టమైంది. గత మూడు సంవత్సరాలుగా ఉక్రెయిన్ ప్రతి ఘటనలో రష్యాకు తగిలిన ఎదురుదెబ్బలు, ఓటమి అంటూ పశ్చిమదేశాలు, వాటి కనుసన్నలలో నడిచే మీడియా వండివార్చిన కట్టుకథలు, కృత్రిమ వీడియోలు వాస్తవం కాదని, ఉక్రెయిన్ ఓడిపోవటం తప్ప మరొకటి జరగదని తేలిపోయింది. నైవేద్యంగా పెట్టిన వాటిని దేవుడు తినడని పూజారికి తెలిసినంతగా భక్తులకు తెలియదు. అలాగే ప్రతిదాన్ని డాలర్ల లాభాలతో కొలిచే ట్రంప్‌కు ఉక్రెయిన్ మీద పెట్టే ప్రతి డాలరునూ రాబట్టుకోవటం కష్టమని, అందువల్లనే ఖనిజాల ఒప్పందం అని కూడా చెబుతున్నారు. విజయం సాధించినట్లు పుతిన్ చెప్పుకోవచ్చు గానీ అది ఉక్రెయిన్‌లో గెలిచో మరొక దానితోనో కాదని ట్రంప్ యంత్రాంగ చర్యలతో అనే కొత్త పల్లవిని పశ్చిమ దేశాల విశ్లేషకులు ఎత్తుకున్నారు. శుక్రవారం నాడు జెలెన్స్కీ వాషింగ్టన్ వెళతాడని, ఒప్పందం మీద సంతకాలు చేస్తాడని వచ్చిన వార్తలు కార్యరూపం దాలిస్తే ఒప్పంద అంశాలు వెల్లడైన తరువాత మాత్రమే ఒక స్పష్టత వస్తుంది. ఒకవైపు చైనా మీద ఇక యుద్ధమే శరణ్యం అన్నట్లుగా సుంకాలు విధించేందుకు పూనుకున్నట్లు చెబుతున్న ట్రంప్ బుధవారం నాడు చైనాలో అంతర్భాగం %-% తిరుగుబాటు రాష్ట్రంగా ఉన్న తైవాన్ రక్షణ గురించి వ్యాఖ్యానించేందుకు నిరాకరించాడు. చైనా నేతతో తనకు మంచి సంబంధం ఉందని, చైనా పెట్టుబడులను కోరుతున్నట్లు చెప్పాడు. నిజానికి ఇది చైనాకు బిస్కెట్ వేయటం తప్ప మరొకటి కాదు. తైవాన్‌కు 87 కోట్ల డాలర్ల మిలిటరీ సాయంతో సహా 530 కోట్ల డాలర్లను ఇచ్చేందుకు గతంలో నిర్ణయించిన అమెరికా ఆ నిర్ణయాన్ని స్తంభింపచేసింది. తాజాగా నిధుల విడుదలకు నిర్ణయించింది. అలాంటపుడు బలవంతంగా తైవాన్ స్వాధీనానికి చైనాను అనుమతిస్తారా అన్న ప్రశ్నకు మాట్లాడేందుకు నిరాకరించినంత మాత్రాన వైఖరిని మార్చుకున్నట్లు కాదు. ఉక్రెయిన్ మీద ట్రంప్ మాటలను చూస్తుంటే తైవాన్‌ను కూడా వదిలించుకుంటారా అన్నది జనాభిప్రాయంగా ఉందని, ఇలా అయితే అమెరికా వాగ్దానాలను ఎవరూ నమ్మరని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వాపోయింది. ఖనిజాల ఒప్పందంతో ట్రంప్‌ను సంతుష్టీకరించేందుకు ఉక్రెయిన్ ఎలా చూస్తున్నదో తైవాన్ కూడా అమెరికా నుంచి ఏడు నుంచి పది బిలియన్ డాలర్ల విలువగల ఆయుధాలను కొనుగోలు చేస్తామని లీకులు వదిలింది. కొద్ది రోజులుగా ట్రంప్ చెబుతున్న మాటలు, చేస్తున్న ప్రకటనలకు తేడా ఉంది. అందుకే అవి ఏ విధంగా మారతాయి, ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తాయన్నది ఊహించటం కష్టం.

# మోడీ 'కోత'ల వ్యూహం!




కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు దక్కాల్సిన వాటాకు మోడీ కోత పెట్టాలని భావిస్తున్నారా? దీని ద్వారా ద్రవ్య లోటును పూడ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారా? దశలవారీగా దీన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారా? ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానమే వస్తున్నది. రాష్ట్రాల పన్ను వాటాను తగ్గించేందుకు ఆర్థికశాఖ ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు 'రాయిటర్స్' ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. కేంద్ర వ్యూహాత్మక చర్యలపై అనేక అంశాల్ని ఇందులో ప్రస్తావించింది. ఇప్పటివరకు కేంద్ర పన్నుల ద్వారా రాష్ట్రాలకు వచ్చే వాటా నలభై ఒక్కశాతం ఉండగా ఇందులో ఒకశాతం తగ్గించి నలభైకి పరిమితం చేయాలనే ఆలోచనతో కేంద్రం ముందుకు సాగుతున్నది! ఇలా చేయడం ద్వారా కేంద్రానికి అదనంగా రూ.35వేల కోట్ల ఆదాయం సమకూరనుంది. ఆర్థికవేత్త అరవింద్ పనగరియా నేతృత్వం లోని ఆర్థిక సంఘానికి ఈవిషయమై మోడీ సర్కార్ ఇప్పటికే ప్రతిపాదించినట్టు సమా చారం. అంతకన్నా ముందు మార్చి నెలాఖరున జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో పన్ను వాటాల్లో కోతకు మోడీ ఆమోదం తెలిపి ఆ తర్వాత పరిశీలన నిమిత్తం ఆర్థిక సంఘానికి పంపే అవకాశముంది. ఈ నిర్ణయానికి ఫైనాన్స్ కమిషన్ పచ్చజెండా ఊపితే ఇక 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ఇది అమల్లోకి రానుంది. దేశంలో అధికారాన్ని చేపట్టిన వారెవరైనా పార్టీలు, రాజకీయాలకతీతంగా నడుచుకోవాలి. రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధుల్ని త్వరితగతిన విడుదల చేయాలి.ఏదైనా విపత్తులాంటిది వస్తే అవసరాన్ని బట్టి 'ప్రత్యేక' ంగా ఆదుకోవాలి కూడా. కానీ ఈ దశాబ్దకాలంగా జరుగుతున్న పరిణామాల్ని చూస్తే మోడీ సర్కార్ అలాంటి విధానాలకు ఎప్పుడో స్వస్తి పలికినట్టు తేటతెల్లమవుతున్నది. ఎనభైయవ దశకంలో కేంద్ర పన్నుల్లో ఇరవై శాతం ఉన్న వాటా రానురానూ 41 శాతానికి పెరిగింది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీలైతే పెంచాలి, తప్పదనుకుంటే అలాగే ఉంచాలి.కానీ అందులోనూ కోత విధించడానికి సిద్ధమవ్వడం సమంజసం అనిపించుకోదు. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో కేంద్రం ద్రవ్యలోటు 4.8 శాతం ఉండగా అదే సమయంలో రాష్ట్రాల ద్రవ్యలోటు దేశ జీడీపీలో 3.2 శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో వసూళ్లను బట్టి మాత్రమే కేంద్రం ఈ అంచనా వేసింది. భవిష్యత్తులో పన్ను వసూళ్లు భారీగా పెరిగితే, రాబడి కూడా మరింత పెరుగుతుంది. నాలుగేండ్ల క్రితం కరోనా మహమ్మారి దేశాన్ని ఎంతగానో ఉక్కిరిబిక్కిరి చేసిందో తెలిసిందే. ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రజల కొనుగోలుశక్తి పూర్తిగా పడిపోయింది. ఉపాధి రంగం ఇంకా కోలుకోనేలేదు. ఇలాంటి విపత్కర పరిస్థితిని అర్థం చేసుకుని ఆదుకో వాల్సిన కేంద్రం కాడి వదిలేసింది చూశాము. తర్వాత కాలంలో సెస్సులు, సర్‌చార్జీలను విధించిందని, ఇందులో ఏమాత్రం వాటా దక్కకుండా చేసి రాష్ట్రాలపై అధికభారం మోపిందని ప్రభుత్వాలు మొత్తుకున్నాయి. అయినా కేంద్రం ముందుకే వెళ్లింది తప్ప వెనుకడుగు వేయలేదు. గతంలో మొత్తం పన్ను ఆదాయంలో సెస్సులు, సర్‌చార్జీల వాటా 9శాతం నుంచి 12శాతంగా ఉండేది. అది ఇప్పుడు పదిహేను శాతానికి పెరి గింది. దీనికితోడు పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ భారం రాష్ట్రాలకు గుదిబండగా మారింది. వాస్తవానికి జీడీపీలో అరవై శాతం వాటా రాష్ట్రాలు అందిస్తున్నాయని, 2017 జులై నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చాక రాష్ట్రాలకు సొంతంగా పన్నులు పెంచుకునే అవకాశాలు లేకుండా పోయాయని రాయిటర్స్ పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గిస్తే ఇంకేముంది? ప్రభుత్వాలు మరిన్ని ఇబ్బందుల్లో పడుతాయి. సంక్షేమ పథకాలపై కూడా దీని ప్రభావం పడక తప్పదు. కేంద్రం గత ఐదేండ్లుగా ద్రవ్యలోటు గ్రాంట్లు రూ.1.18లక్షల కోట్ల నుంచి రూ.13,700కోట్లకు తగ్గించింది. రాష్ట్రాల హక్కులకు పాతరేస్తున్నది.వాటాలు, గ్రాంట్లు, నిధుల విషయమై అనేక కొర్రీలు పెడుతున్నది. కేంద్ర ఆర్థిక విధానాలు తమ రాష్ట్రాలకు తీవ్రనష్టం చేస్తు న్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులైతే ప్రధాని తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఢిల్లీ వేదికగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆందోళన కూడా చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తీరు 'దున్నపోతుపై వర్షం పడ్డ' చందమే! ఇప్పటికే బీజేపీ పాలిత ప్రభుత్వాలను ఒకరకంగా, బీజేపీయేతర ప్రభుత్వాలను ఇంకోరకంగా చూస్తూ రాష్ట్రాలపై వివక్షను ప్రదర్శిస్తున్నది. ఈ నేపథ్యంలో పన్నుల వాటాలో 'ఒక్కశాతం' కుదింపును అమలు చేస్తే కేంద్ర,రాష్ట్రాల మధ్య ఎడబాటు మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఆర్థికాన్ని చక్కదిద్దే పేరుతో ఏ రాష్ట్రానికి కోతలు పెట్టినా అంతిమంగా దాని ప్రభావం ప్రజల పైనే పడుతుందన్న విషయాన్ని పాలకులు విస్మరించడం ఇక్కడ బాధాకరం.

# భాషాధిపత్యం




భాష అనేది ఆయా సమూహాల సాంస్కృతిక అభివ్యక్తి. ప్రజల సంస్కృతి, సంస్కారం వ్యక్తమయ్యేది వారి మాతృభాషలోనే. జనుల హృదయావిష్కరణ జరిగేది వారి భాషలోనే. వారి బాధ, దు:ఖం, వేదన, సంతోషం, ఆనందం, ప్రేమ, అన్నింటికీ మాతృభాషే వాహకం. అందుకే మాతృభాషల ప్రాధాన్యతను ఎవరూ కాదనలేరు. మనదేశం, వేలాది భిన్నభాషల, సంస్కృతుల సమ్మేళనం. భిన్నత్వంలో ఏకత్వం లాంటి ఈ జాతి జీవనాడిపై ప్రతిసారీ దాడి జరుగుతూనే ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్‌వాళ్లు మనల్ని ఆక్రమించాక మన సంస్కృతిలోకి భాష ద్వారా కూడా చొరపడే ప్రయత్నం చేశారు. మన విద్యావిధానానికి రూపకల్పన చేసిన మెకాలె, రక్తంలో భారతీ యులుగా, ఆలోచనలో ఆంగ్లేయులుగా ఉండేట్టు విద్యను తీర్చిదిద్దారు. వారి ఆలోచనలకు అనుకూలంగా సేవకులుగా కొనసాగాము.ఆ తర్వాత ప్రపంచీకరణ పేరుతో వచ్చిన మార్కెట్ విస్తరణ, మన సాంస్కృతిక మూలాలపైనే కేంద్రీకరించాయి. ఆంగ్లభాషే జీవన భాషగా, జీవనోపాధిగా నిర్మించబడింది. ఏకరూప సంస్కృతిని తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది. ఇప్పుడు మితవాద మతతత్వ శక్తులు సాంస్కృతిక వైవిధ్యతపై తీవ్రంగా దాడి ఎక్కుపెట్టారు. ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక, ఒకే పన్ను, ఒకే దేవుడు, ఒకే మతం, ఒకే నాయకుడు ఇలా ఒకే సంస్కృతిగా మార్చాలన్న ప్రయత్నంలో భాగంగానే నూతన విద్యావిధానాన్ని (2020) తీసుకువచ్చారు. గత కొన్ని సంవత్సరాల నుండి భాషాపరమైన ఆధిపత్యం కోసం పనిచేస్తున్నారు. అందులో భాగంగా హిందీ భాషను, ఇతర ప్రాంతీయ, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై రుద్దే చర్యలకు త్రిభాషా సూత్రం ఆధారంగా పాల్పడుతున్నారు. దీన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ మూడో భాషగా హిందీని అంగీ కరించబోమని, మరో భాషా యుద్ధానికి సిద్ధమని, బలవంతంగా హిందీని రుద్దటాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. అయితే నూతన విద్యావిధానంలో అనేక అంశాలూ అంగీకరించలేమని కూడా తేల్చి చెప్పారు. విద్య ఉమ్మడి జాబితాలోనిదని రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రతిగా కేంద్రం, ఎన్.ఈ.పి.ని, త్రిభాషా సూత్రం అమలుచేయని యెడల సర్వశిక్షా అభియాన్ నిధులు విడుదల చేయ బోమని నిధులు నిలిపివేసింది. ఇది రాజ్యాంగ సమాఖ్య సూత్రాలకు విరుద్ధమని నిరసనలు మొదలయ్యాయి. తమిళనాడులోని బీజేపీ నేత, నటి రంజనా నాచియార్ ఈపాలసీని వ్యతిరేకిస్తూ ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మూడు భాషలను విద్యార్థులపై రుద్దడం చాలా తప్పనీ ఆమె తెలిపారు. హిందీ అధికారభాషే కానీ, జాతీయ భాష కాదని ఆమధ్య తమిళనటుడూ ఓ ప్రకటన చేశాడు. హిందీభాష గురించి, దాని అమలు గురించీ ఇంత వివాదం జరుగుతున్నా అసలు ప్రభుత్వ పాలన, ఇతర వ్యవహారాలన్నీ, రాష్ట్రాల్లో, కేంద్రంలో ఆంగ్లభాషలోనే సాగటం మనం చూస్తున్నాము. హిందీ ప్రాంతాల్లో హిందీ, ఆంగ్లభాషలే పాఠశాలల్లో బోధిస్తున్నారు. త్రిభాష సూత్రమేదీ అక్కడ పూర్తిగా అమలు కావడం లేదు. నేటి బోధనా ప్రమాణాలను పరిశీలిస్తే అన్ని భాషల నిబంధన ఏ భాషా సరిగా నేర్వలేని స్థితికి చేరింది. 2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూలు ప్రాంతాల్లో 22భాషలు ఉండగా వాటిలో 17భాషలు తిరోగమన బాట పట్టాయని, మాట్లాడే వారు తగ్గిపోతున్నారని, హిందీ, బెంగాలీ తర్వాత మూడవ స్థానంలో ఉన్న తెలుగు కూడా నాల్గవ స్థానానికి పడిపోయిందని పరిశోధకులు చెబుతున్నారు. మనదేశంలో సగటున రెండు నెలలకు ఒక భాష కను మరుగైపోతోందనీ గత యాభై ఏండ్లలో 283 భాషలు అదృశ్యమయ్యాయని వారు వివరిస్తున్నారు. ఉత్తర భారతంలో వందేండ్లలో 25 భాషలు కనుమరుగయ్యాయి. అందుకే తమిళనాడు ముఖ్యమంత్రి కూడా ఇదే వివరిస్తున్నారు. హిందీని ఆధిపత్యంలోకి తీసుకువచ్చి, ఉత్తర భారతంలోని అనేక భాషలు-భోజ్‌పురి-మైథిలీ, అవధీ, బ్రజ్, బుందేలీ, గర్వాల్, కుమావోని, మాగాహి, మార్వారీ, మాల్వీ, ఛత్తీస్‌గడీ, సంథాల, ముండారీ మొదలైన భాషల న్నింటినీ మింగేశారు. యూపీ, బీహార్ హిందీ 'హార్ట్‌ల్యాండ్స్' కాదు. వారి నిజమైన భాషలు అవశేషాలుగా మిగిలా యని, భాషా అస్తిత్వాన్ని గుర్తు చేస్తున్నారు. తమభాషను కోల్పోయిన జాతి సజీవ సంస్కృతినీ కోల్పోతుంది. భిన్నమైన సాంస్కృతిక వైవిధ్యాలను గుర్తించ నిరాకరిస్తూ భాషాధిపత్యాన్ని కొనసాగించాలనుకోవడం సరైనది కాదు. అందుకు ప్రతిఘటన కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. వైవిధ్యతలను వైరుధ్యాలుగా చేసి, వైశమ్యాలను పెంచే ప్రయత్నం వ్యతిరేకించాల్సిన అంశం. భాషలు ఎన్నయినా నేర్చుకోవచ్చు, వారివారి ఇష్టాలను బట్టి. ఒక భాషను ఇంకోభాషకు ప్రతిగా నిలపడం సరికాదు. భాషను కూడా మతతత్వానికి, ఆధిపత్యానికి ఉపయోగించుకుని మనుషుల మధ్య, ప్రాంతాల మధ్య విభజన తీసుకువచ్చి రాజకీయ ప్రయోజనాలను పొందాలనే ప్రయత్నాల్ని తిప్పికొట్టాల్సిందే. రాష్ట్రాల హక్కులను, సమాఖ్య విధానాలను గౌరవించి సమైక్యంగా ముందుకుపోవాలి.

## అది పూర్తవగానే.. ఎయిర్‌పోర్టు నిర్మాణం



హైదరాబాద్: గత ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేనందువల్లే ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ ఆలస్యమైందని పౌర విమాయయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. కవాడిగూడలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రామ్మోహన్ నాయుడు ప్రసంగించారు. వరంగల్ ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ శుభవార్తను ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు క్లియరెన్స్ రావాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని అది తన హయాంలో అది జరగడం సంతోషదాయకమని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్టు గతంలో ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా ఉండేది అని, 1981 వరకూ అక్కడ ఏదో ఒక కార్యకలాపం జరుగుతూ ఉండేది అని ఆయన అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని తెలిపారు. గత పదేళ్లలో దేశంలోని ఎయిర్‌పోర్టుల సంఖ్య 79 నుంచి 150 పెరిగిందని తెలియజేశారు. తెలుగు ప్రజల మంత్రిగా పని చేయాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తనకు మార్గనిర్దేశనం చేశారని పేర్కొన్నారు. ఎపి కోసం ఎలా పని చేస్తావో, అదే చిత్తశుద్ధితో తెలంగాణ కోసం కూడా పని చేయాలని సూచించినట్లు తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్టు విషయంలో కొన్ని సమస్యలు వచ్చినా.. వాటికి అధిగమించామని తెలిపారు. ఎయిర్‌పోర్టుకు 2800 మీటర్ల రన్‌వే అవసరమన్నారు. 280 ఎకరాల భూసేకరణ అవసరమని కేంద్ర నుంచి ప్రతిపాదనలు వచ్చామని తెలిపారు. భూసేకరణ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గాజాస్ట్రిప్‌కు సాయాన్ని అడ్డుకుంటాం



టెల్ అవీవ్ : గాజాస్ట్రిప్‌లోకి అన్ని రకాల సాయాన్ని, వస్తువుల ప్రవేశాన్నిఅడ్డుకుంటామని ఇజ్రాయిల్ ఆదివారం ప్రకటించింది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపు కోసం ఇజ్రాయిల్ చేస్తున్న ప్రతిపాదనను హమాస్ అంగీకరించకపోతే 'తీవ్రమైన పరిణామాలు' ఉంటాయని హెచ్చరించిన సంగతి తెలిసిందే. సాయం పూర్తిగా నిలిచిపోయిందా లేదా అనేది తెలియాల్సి వుంది. రంజాన్ మరియు పాస్ ఓవర్ లేదా ఏప్రిల్ 20 వరకు కాల్పుల విరమణ మొదటి దశను పొడిగించే ప్రతిపాదనకు మద్దతు ఇస్తున్నట్లు ఇజ్రాయిల్ ఆదివారం తొలుత ప్రకటించింది. అమెరికా పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ నుండి ఈ ప్రతిపాదన వచ్చినట్లు ఇజ్రాయిల్ తెలిపింది. ఇజ్రాయిల్-హమాస్ కాల్పుల విరమణ మొదటి దశలో.. మానవతా సాయం కొనసాగింది. అయితే ఈ ఒప్పందం శనివారంతో ముగిసింది. కాల్పుల విరమణ రెండవ దశపై చర్చలు జరగాల్సి వుంది. రెండవదశలో ఇజ్రాయిల్ సైన్యం ఉపసంహరణ, శాశ్వత కాల్పుల విరమణకు బదులుగా హమాస్ మిగిలిన బందీలను విడిచిపెట్టాల్సి వుంది. ఈ ఒప్పందం ప్రకారం..హమాస్ మొదటి రోజు సంగ బందీలను విడుదల చేయాల్సి వుందని, శాశ్వతకాల్పుల విరమణపై ఒప్పందం కుదిరిన తర్వాత మిగిలిన వారిని విడుదల చేయాల్సి వుందని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ కార్యాలయం తెలిపింది. ఇజ్రాయిల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ కోసం ఏడాది నుండి మధ్యవర్తిత్వం వహిస్తున్న ఈజిప్ట, ఖతార్, అమెరికాలు ఈ ఒప్పందంపై వ్యాఖ్యానించాల్సి వుంది. హమాస్ కూడా ఈ ప్రతిపాదనపై ఇప్పటికీ స్పందించలేదు.

## నేడు ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్..


### ఉదయం 8గంటలకు ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు.



అమరావతి : ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు ఫిబ్రవరి 27న జరిగిన విషయం తెలిసిందే. కష్ణా-గుంటూరు జిల్లాల్లో ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నంలో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఒక స్థానానికి పోలింగ్ నిర్వహించారు. ఈ మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నేడు కౌంటింగ్ మొదలుకానుంది. గుంటూరులోని ఏసీ కాలేజీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కోసం 28 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. 600 మంది సిబ్బందితో కౌంటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.ఏసీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్స్‌ను నిరంతరం వెబ్ కెమెరాలతో పరిశీలిస్తుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆంధ్రా యూనివర్శిటీ ఈఈఈ బిల్డింగ్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏలూరులోని సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2 లక్షల 18 వేల 902 ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్ ఏర్పాటు చేయగా.. 17 రౌండ్లులలో ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## హర్యానాలో దారుణం..

### సూట్‌కేసులో కాంగ్రెస్ మహిళా కార్యకర్త మృతదేహం



హర్యానా : హర్యానాలో మహిళా కాంగ్రెస్ నేత హిమానీ నర్వాల్ దారుణ హత్యకు గురైంది. దుండగులు ఆమెను గొంతునులిమి చంపేశారు. అనంతరం ఆమె డెడ్ బాడీని సూట్‌కేసులో కుక్కి శివారు ప్రాంతంలో పడేశారు. ఈ హత్యపై కాంగ్రెస్ హైకమాండ్ స్పందించింది. హిమానీ నర్వాల్ హత్యపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని.. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం ఆమె హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కొంచెం అతి ఖర్చుకు 100 కోట్ల మంది దూరం

### అత్తెసరు ఆదాయమే అందుకు కారణం

### భారత్‌లో 10 శాతం మంది దగ్గరే 57.7 శాతం సంపద

### 50 ఏళ్ల కనిష్టానికి మధ్యతరగతి వర్గం పొదుపు

### వారిలో సగం మందికి పదేళ్లుగా వేతనం పెంపే లేదు

### అనూహ్యంగా విస్తరిస్తున్న అసమానతలు: బ్లూమ్ వెంచర్స్



ఆసియాలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌లో వినియోగదారుల వర్గం పెరగడం లేదు. సంపన్నుల సంపద మాత్రమే పెరుగుతోంది. ఏకంగా 100 కోట్ల మంది వద్ద వస్తువులు, సేవల మీద వెచ్చించేందుకు డబ్బు లేదు! బ్లూమ్ వెంచర్స్ సంస్థ నివేదిక ఈ మేరకు వెల్లడించింది. 143 కోట్ల జనాభాలో అత్యవసరం కాని వస్తువులు, సేవలపై, అంటే ఓ మాదిరి విలాసాలపై ఖర్చు చేసే ప్రజల సంఖ్య చాలా తక్కువని తెలిపింది. వెంచర్ క్యాపిటల్ నివేదిక ప్రకారం దేశంలో 13 నుంచి 14 కోట్ల మందే 'వినియోగ వర్గం'గా ఉన్నారు. కనీసావసరాలకు మించి కొనుగోలు చేయగల సామర్థ్యం వీరికే ఉంది. ఈ వినియోగదారుల వ్యయంపైనే దేశ జీడీపీ ఎక్కువగా ఆధారపడి ఉందని నివేదిక పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల సౌలభ్యంతో ఎక్కువ వెచ్చిస్తున్నా చాలావరకు అది అత్యవసర సేవల కోసమే ఉంటోందని తెలిపింది. కొత్త స్టార్టప్‌ల సేవలకు వారు డబ్బు వినియోగించడం లేదని తెలిపింది. భారత్‌లో వినియోగదారుల మార్కెట్ విస్తృతంగా విస్తరించడం లేదని, సంపన్నుల సంఖ్య పెరగడం లేదని, ఉన్నవారే మరింత సంపన్నుల వుతున్నా రని ఈ సర్వే మరోసారి తేల్చిందని నిపుణులంటున్నారు. ఈ మార్పు వ్యాపార ధోరణులను ప్రభావితం చేస్తోందని చెబుతున్నారు. మధ్యతరగతిపై రోకటిపోటు1990లో జాతీయాదాయంలో 34 శాతంగా ఉన్న భారతీయ సంపన్నుల వాటా ఇప్పుడు ఏకంగా 57.7 శాతానికి పెరిగింది. దిగువ సగం జనాభా వాటా 22.2 శాతం నుంచి 15 శాతానికి పడిపోయింది. ఆర్థిక పొదుపు కూడా క్షీణిస్తోంది. మెజారిటీ భారతీయుల రుణాలు పెరుగుతున్నాయి. ఆర్థికంగా ఎదుగుతున్న వినియోగదారులు కొనుగోళ్ల కోసం దాదాపుగా రుణాలపై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో అరక్షిత రుణాల నిబంధనలను ఆర్బీఐ కఠినతరం చేయడం వారిని బాగా ప్రభావితం చేస్తోంది. వినియోగదారుల డిమాండ్‌కు ప్రధాన చోదకశక్తిగా ఉన్న మధ్యతరగతి కుంచించుకుపోతోంది. దేశంలో పన్ను చెల్లించే మధ్య తరగతిలో సగం మందికి దశాబ్దం కాలంగా వేతనాల్లో పెరుగుదల లేదు. పైపెచ్చు ద్రవ్యోల్బణంతో పోలిస్తే వారి ఆదాయాలు సగానికి పడిపోయాయి. ఈ ఆర్థిక మాంద్యం మధ్యతరగతి పొదుపును దాదాపుగా నాశనం చేసేసింది. భారతీయ కుటుంబాల నికర ఆర్థిక పొదుపు 50 ఏళ్ల కనిష్టానికి చేరిందని ఆర్బీఐ పదేపదే చెబుతోంది. దాంతో మధ్యతరగతి గృహ వ్యయాలతో ముడిపడ్డ ఉత్పత్తులు, సేవలకు ముున్ముందు గడ్డుకాలమేనని నివేదిక సూచిస్తోంది.

### ఏఐ దెబ్బ...

సాంకేతికత, యాంత్రీకరణ దెబ్బకు వైట్ కాలర్ ఉద్యోగాలు శరవేగంగా మాయమవుతున్నట్టు మార్సెలస్ నివేదిక హెచ్చరిస్తోంది. క్లరికల్, సెక్రటేరియల్ పోస్టులను క్రమంగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యవస్థలు భర్తీ చేస్తున్నాయి. దాంతో తయారీ రంగంలో పర్యవేక్షక ఉద్యోగాలూ తగ్గుతున్నాయి. ఏఐ తాలూకు ఈ దుష్ప్రభావం గురించి ఆర్థిక సర్వే-2025 కూడా పేర్కొంది. ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతున్నా కార్మికులపై ఆధారపడే మన ఆర్థిక వ్యవస్థను ఇది దెబ్బ తీస్తుందని హెచ్చరించింది. వృద్ధిని కూడా ఇది దెబ్బ తీస్తుందని ఐఎంఎఫ్ హెచ్చరించింది. పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, విద్యా సంస్థల మధ్య సహకారం, సమగ్ర విధానం అవసరమని నివేదిక పేర్కొంది. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం విషయంలో అలసత్వం చూపితే భారత్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది.

# పునర్విభజన పేచీ తేల్చేదెలా?



ఎప్పటినుంచో చర్చకొస్తున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అంశంపై ఎట్టకేలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నోరువిప్పారు. ఈ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కూడా అన్నారు. ఏ విషయమైనా వివాదాస్పదమైనప్పుడు వెంటనే వివరణనిచ్చి సందేహాలను తొలగించటం ప్రభుత్వాల బాధ్యత. 2023 సెప్టెంబర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా డీఎంకే నాయకురాలు కనిమొళి దీన్ని ప్రస్తావించారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ అమలు చేస్తే దక్షిణాదికి, ముఖ్యంగా తమిళనాడుకు అన్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆ సమస్యే తలెత్తదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఇప్పుడు అమిత్ షా అయినా, గతంలో మోదీ అయినా అన్యాయం జరగబోదని వాగ్దానం చేస్తున్నారు. మంచిదే. మరైతే పునర్వి భజన ఎలా ఉండబోతోంది? ఏ ప్రాతిపదికన చేస్తారు? అది చెప్పనంత కాలమూ ఈ సంశయాలు సమసిపోవు. జనాభా ప్రాతిపదికనే తీసుకుంటే అన్యాయం జరుగుతుందన్నది దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న సందేహం. అందుకు ఇతరత్రా ప్రాతిపదికలు తీసుకోబోతున్నామని తేటతెల్లం చేసినప్పుడే అందరికీ స్పష్టత వస్తుంది. దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాలు చాలా అంశాల్లో సాపేక్షంగా వెనకబడి వున్నాయి. విద్య, వైద్యం, ఆర్థికం వగైరాల్లో దక్షిణాదిదే ముందంజ. ఇదంతా జనాభాను అదుపు చేయటం వల్లనే సాధ్యమైంది. 2011 జనాభా లెక్కల ప్రకారం బిహార్‌లో జనాభా పెరుగుదల రేటు 25 శాతంగావుంటే, కేరళలో అది 5 శాతం మాత్రమే. ఎన్నికలు జరిగినప్పుడల్లా బీజేపీ 'డబుల్ ఇంజన్ సర్కారు'ను తెరపైకి తెస్తుంది. ఆ సంగతెలా వున్నా దేశానికి 'గ్రోత్ ఇంజన్' దక్షిణాది అని చెప్పవచ్చు. అందుకే పునర్విభజనపై ఉన్న సందేహాలను పారదోలటం అవసరం. జనాభా లెక్కల సేకరణ జరిగి గణాంకాలు వెల్లడైనప్పుడల్లా ఆ ప్రాతిపదికన నియోజకవర్గాల హద్దులు, చట్టసభల్లో స్థానాల సంఖ్య మార్చాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దానికి అనుగుణంగా 1951, 1961, 1971 సంవత్సరాల జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రాల అసెంబ్లీల్లోని స్థానాల సంఖ్య మారుతూ వచ్చింది. నియోజకవర్గాల పరిధులు కూడా మారాయి. కానీ 1976లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దీనికి బ్రేక్ వేశారు. ఆత్యయిక స్థితి కొనసాగుతున్న వేళ 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి 2001 వరకూ పునర్విభజన ప్రక్రియను స్తంభింపజేశారు. అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి జనాభా పెరుగుదలను అరికడితే ఏ రాష్ట్రమూ స్థానాల సంఖ్యను కోల్పోకుండా ఉంటుందని ఆమె ప్రభుత్వం భావించింది. కానీ ఎప్పటిలా దక్షిణాది రాష్ట్రాలే జనాభా అదుపులో ముందున్నాయి. 2001లో తప్పనిసరై పునర్విభజన ప్రక్రియ మొదలెట్టినా అది కేవలం నియోజకవర్గాల పరిధుల్లో మార్పులకే పరిమితమైంది. స్థానాల సంఖ్య యథాతథంగా ఉండిపోయింది. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను దృష్టిలో ఉంచుకునే ఆ పనిచేశారు. జనాభా పెరుగుదల రేటులో అసమతౌల్యం చాలా సమస్యలకు దారితీస్తోంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో ఒక ఎంపీ సగటున 30 లక్షలమంది జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి వుంటుంది. అదే తమిళనాడులో అయితే దాదాపు 18 లక్షలమంది జనాభాకు ప్రతినిధిగా ఉంటారు. అంటే పునర్విభజన ప్రక్రియ ప్రాతిపదిక అన్ని అంశాల్లోనూ సమతుల్యతను సాధించాల్సి వుంటుంది. 1977 నాటి లోక్‌సభలో ప్రతి ఎంపీ సగటున 10.11 లక్షల జనాభాకు ప్రాతినిధ్యంవహించారు. అయితే అన్ని నియోజకవర్గాలూ ఈ చట్రంలో ఇమిడే అవకాశం ఉండదు గనుక కాస్త అటూ ఇటూగా నిర్ణయించారు. జనాభా లెక్కల సేకరణలో ఇప్పటికే మనం నాలుగేళ్లు వెనకబడి వున్నాం. కానీ కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం ప్రస్తుత జనాభా దాదాపు 143 కోట్లు. ఈ జనాభాకు 1977 నాటి ప్రాతిపదికన ఎంపీ స్థానాలు నిర్ణయించాల్సివస్తే వాటి సంఖ్య ఇంచుమించు 1,400కు చేరుతుంది. దీని ప్రకారం యూపీ స్థానాల సంఖ్య (ఉత్తరాఖండ్ కలుపు కొని) 85 నుంచి మూడురెట్లు పెరిగి 250కి చేరుతుంది. బిహార్‌కు (జార?ండ్ కలుపుకొని) ప్రస్తుతం ఉన్న 25 స్థానాలూ 82కు చేరుతాయి. తమిళనాడుకు దాదాపు రెట్టింపు సీట్లు పెరిగి 39 నుంచి 76 అవుతాయి. కేరళకు మాత్రం ప్రస్తుతం ఉన్న 20 కాస్తా 36 అవుతాయి. నియోజకవర్గానికి 20 లక్షల జనాభా ఉండాలనుకుంటే మొత్తం స్థానాలు 707 అవుతాయి. కానీ అలా జరిగితే తమిళనాడు స్థానాల సంఖ్య ఇప్పుడున్న మాదిరే ఉండిపోతుంది. కేరళ మాత్రం రెండు స్థానాలు కోల్పోతుంది. యూపీ మాత్రం 126కు చేరుతుంది. మన నూతన పార్లమెంటు భవనం 888 మంది ఎంపీలు ఆసీనులు కావటానికి వీలుగా నిర్మించారు. ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా, ఉన్న స్థానాలు కోల్పోకుండా పునర్విభజన ఉంటుందని అమిత్ షా చెప్పటం ఊరట కలిగిస్తుంది. కానీ జమ్మూ, కశ్మీర్‌లో జరిగిందేమిటి? అక్కడ అసెంబ్లీ స్థానాలు (లద్దాఖ్ మినహా) 83 నుంచి 90కి చేరు కున్నాయి. కొత్తగా పెరిగిన 7 స్థానాల్లో హిందువులు అధికంగా వున్న జమ్మూకు 6 వస్తే, ముస్లింల ప్రాబల్యంవున్న కశ్మీర్‌కు ఒక్కటి మాత్రమే పెరిగింది. అందుకే కేవలం అన్యాయం జరగదన్న హామీ మాత్రమే సరిపోదు. పునర్విభజన ప్రక్రియకు ఇక ఎంతో సమయం లేదు గనుక దానికి అనుసరించే ప్రాతిపదికలేమిటో తేటతెల్లం చేయటం అవసరం. అది చేయనంత కాలమూ సందేహాలు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. వాటిని అబద్ధాలుగా కొట్టిపారేసినంత మాత్రాన సమసిపోవు.

# చట్టసభలకూ పరిమితులు!



నిబద్ధత, సచ్ఛీలత, నిబంధనలపట్ల సంపూర్ణ అవగాహన కలిగినవారి సారథ్యంలో చట్టసభలుంటే అలాంటిచోట ఆరోగ్యవంతమైన చర్చలు జరుగుతాయి. ప్రజాస్వామ్యానికి ఆ సభ తలమానికమవు తుంది. కానీ అధికార పక్షానికి వంతపాడేవారు, వారి ఇష్టారాజ్యానికి పక్కతాళం వేసేవారు అధ్యక్ష స్థానాల్లో కూర్చుంటున్నారు. తాము ఎవరికీ జవాబుదారీ కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అలాంటి బాపతు నేతలకు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. తనను బిహార్ శాసనమండలి నుంచి బహిష్కరించటాన్ని సవాలుచేస్తూ ఆర్జేడీ సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అంగీకరిస్తూ ఆయన్ను తక్షణం సభలోకి అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సభ్యుల అనుచిత ప్రవర్తనకు తగిన శిక్ష ఉండాలితప్ప మితిమీరకూడదని తేల్చిచెప్పింది. నిరుడు మార్చిలో గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలోనూ, ఆ తర్వాత ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంలోనూ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై సునీల్ కుమార్ సింగ్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్నది అభియోగం. పాము కుబుసం విడిచినట్టు తరచు రాజకీయ అభిప్రాయాలు మార్చుకోవటం నితీశ్‌కు అలవాటని, ఇప్పటికి తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి అయినా ఎమ్మెల్యేగా ప్రజలనుంచి ఎన్నిక కాలేదని సునీల్‌కుమార్ సింగ్ విమర్శించారు. అధికారమే పరమావధిగా ఒకసారి యూపీఏ, మరోసారి ఎన్డీయే కూటములతో చెలిమి చేయటాన్ని ఎద్దేవా చేస్తూ ఆయన్ను 'పాల్తూరామ్' అని హేళన చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి నివేదించారు. సునీల్ తప్పు చేశారని ఎథిక్స్ కమిటీ నిర్ధారించి సభా బహిష్కారానికి సిఫార్సుచేసింది. శాసనమండలి దీన్ని ఆమోదించి ఆయన్ను బహిష్కరిస్తూ తీర్మానించింది. మన రాజ్యాంగం కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజన చేసింది. చట్టసభలకు ప్రత్యేక హక్కులుంటాయని, వాటి కార్యకలాపాల్లో లేదా నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోరాదని సభాధ్యక్షులు భావిస్తుంటారు. ముఖ్యంగా ఫిరాయింపులపై వచ్చే ఫిర్యాదుల్ని ఎటూ తేల్చకుండా వదిలేస్తూ తమను ప్రశ్నించరాదంటున్నారు. చిన్న చిన్న కారణాలకు కూడా విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయటం, బహిష్కరణ వేటు వేయటం వంటివి రివాజయ్యాయి. కేవలం పాలకపక్ష ప్రయోజనాలను నెరవేర్చటం కోసమే స్పీకర్లు ఇలా ఇష్టాను సారం ప్రవర్తిస్తున్నారు. నిజమే... రాజ్యాంగంలోని 212(1) అధికరణ ప్రకారం చట్టసభల కార్యకలా పాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణతో ఆ కార్యకలాపాల చెల్లుబాటును న్యాయ స్థానాల్లో సవాలు చేయటానికి వీల్లేదు. నిర్వహణ సంబంధమైన అంశాల్లో న్యాయస్థానాల జోక్యంనుంచి చట్టసభలకు ఇది రక్షణనిస్తుంది. అయితే ఆ కార్యకలాపాల్లో భాగంగా తీసుకునే నిర్ణయాల్లో రాజ్యాంగ విరుద్ధత కనబడినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందన్నది నిపుణుల వాదన. తాజా కేసులో జరిగింది ఇదే. సునీల్ కుమార్ సింగ్ పిటిషన్‌కు అసలు విచార ణార్హత లేదని, 212(1) అధికరణ న్యాయవ్యవస్థ జోక్యాన్నుంచి తమకు రక్షణనిస్తున్నదని శాసన మండలి తరఫు న్యాయవాది వాదించారు. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని అంగీకరించలేదు. చట్ట సభల కార్యకలాపాలు వేరు, అందులో తీసుకునే నిర్ణయాలు వేరు అని స్పష్టం చేసింది. చట్టసభల నిర్ణయాలు వ్యక్తుల ప్రాథమిక హక్కుల్ని ప్రభావితం చేసినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందని తెలిపింది. అంతేకాదు... సునీల్‌కుమార్ సింగ్‌ను బహిష్కరిస్తూ తీసు కున్న ఎథిక్స్ కమిటీ నిర్ణయం పాలనాపరమైన చర్యే తప్ప శాసనవ్యవస్థ కార్యకలాపంగా పరిగణించలేమని తేల్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభ నియంత పోకడలు పోకూడదు. మెజారిటీ ఉందన్న సాకుతో విపక్ష సభ్యుల గొంతు నొక్కడానికీ, వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించటానికీ ప్రయత్నించకూడదు. ఆ పరిస్థితులు తలెత్తితే న్యాయస్థానాలుమౌనంగా ఊరుకోబోవని తాజా తీర్పు తేటతెల్లం చేసింది. చట్టసభ కార్యకలాపాలు సాఫీగా సాగటానికి అనువైన నిబంధనలు రూపొందించుకొనేందుకు రాజ్యాంగంలోని 208వ అధికరణ అధికారమిస్తోంది. సభ క్రమశిక్షణగా నడవటానికి ఎలాంటి నిబంధనలుండాలో, వాటిని ఉల్లంఘించినప్పుడు ఏయే చర్యలు తీసుకోవాలో ఈ నిబంధనలు నిర్దే శిస్తాయి. అయితే నిబంధనల అమలు పర్యవేక్షణకు ఏర్పడిన కమిటీలు తీసుకునే నిర్ణయాలు పాలనాసంబంధ పరిధిలోకి వస్తాయని గుర్తించటం తప్పనిసరని తాజా తీర్పు చెబుతోంది. ఆ నిర్ణయాలకు మెజారిటీ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో దీనికి సంబంధం లేదు. ఒక చర్యకు ప్రతిగా తీసుకునే ఏ నిర్ణయమైనా హేతుబద్ధతకూ, తార్కికతకూ లోబడివుండటం అవసరం. పిచ్చు కపై బ్రహ్మాస్త్రం తరహాలో అధికారం ఉంది కదా అని ఏమైనా చేస్తామంటే ప్రజాస్వామ్యంలో చెల్లదు. చట్టసభలు ఇష్టానుసారం వ్యవహరించే రోజులు పోయాయి. సభానిర్వహణ సవ్యంగా జర గటం, క్రమశిక్షణ కట్టుతప్పకుండా చూడటం అవసరమే. కానీ అందుకోసం అమలుచేసే చర్యలు అతిగా ఉండకూడదు. సభ్యులు పరిధి మీరారని భావించినప్పుడు అభిశంసించడం, మందలించడం, నిర్దిష్ట కాలానికి సభనుంచి సస్పెండ్ చేయడంవంటి అవకాశాలున్నాయి. కానీ విచక్షణ మరిచి నేరుగా బహిష్కరణ వేటు వేయటం అతిగా వ్యవహరించటమే అవుతుంది. ఎథిక్స్ కమిటీల నిర్ణ యాలు పాలనానిర్వహణ కిందికే వస్తాయని, వాటిపై న్యాయసమీక్ష తప్పదని సుప్రీంకోర్టు నిర్ణయించటం హర్షించదగ్గది. నియంతృత్వ పోకడలు పోయే పాలకపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టు.